




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
నవంబరు 23, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




## మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే

- ఇందిరను తిట్టే స్థాయి నీకు లేదు కేసీఆర్
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే
- 'పేదరిక నిర్మూలన కోసం ఇందిరమ్మ ఏం చేయలేదన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.
- కేసీఆర్.. ఇందిరా గాంధీని కూడా తిడుతున్నారు
- వారిద్దరికీ పేదల కష్టాలు పట్టవు
- హరిత విప్లవం వల్లే దేశంలో ఆహార కొరత తీరింది
- తెలంగాణ ప్రజలు ఇచ్చే విజయ కానుకను భారతదేశం మొత్తం ప్రతిబింబిస్తుంది

నల్లగొండ:

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇందిరా గాంధీని తిట్టే స్థాయి కేసీఆర్‌కు లేదంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ సభలో ఖర్గే మాట్లాడుతూ.. 'పేదరిక నిర్మూలన కోసం ఇందిరమ్మ ఏం చేయలేదన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. కేసీఆర్.. ఇందిరా గాంధీని కూడా తిడుతున్నారు. మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే. వారిద్దరికీ పేదల కష్టాలు పట్టవు. హరిత విప్లవం వల్లే దేశంలో ఆహార కొరత తీరింది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ లేకుంటే తెలంగాణ ఎలా ఉండేది?. దేశంలో ఆహార ధాన్యాల కొరత తీర్చింది ఇందిరమ్మ. రైతులకు న్యాయం చేయడమే ఇందిరమ్మ రాజ్యం. దళితులు, నిరుపేదలకు న్యాయం చేయడమే ఇందిరమ్మ రాజ్యం. హరిత, శ్వేత విప్లవం వచ్చినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారు?.

# ధరణి తీసేస్తే మళ్లీ దళారి రాజ్యం




- ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్
- రేవంత్ రెడ్డి పెద్ద దొంగ.. నీతి నియమం లేని వ్యక్తి: కేసీఆర్
- రేవంత్ మూడు గంటల కరెంట్ సరిపోతుందని అంటున్నారు
- అలాంటి తప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దని కేసీఆర్ హితవు
- 10 హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవడం రైతులకు సాధ్యం కాదు
- ఆ మోటర్లు పెట్టాలంటే 50 నుంచి 60 వేల కోట్లు కావాలి
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఓటు వేసి ఆగం కావొద్దు

మహబూబ్‌నగర్/వికారాబాద్

ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ అని మండిపడ్డారు సీఎం కేసీఆర్. పోటీలో ఉన్న అభ్యర్థుల గుణగనాలతోపాటు వారి పార్టీల విధానాన్ని చూసి ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. గతంలో కొడంగల్ వాసులు ఎక్కడికెక్కడికో వలసలుపోయేవారని.. ఆ పరిస్థితి నేడు మారిందని తెలిపారు. కొడంగల్‌లో బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూడు గంటల కరెంట్

## మరో కలకలం..



- కోయంబత్తూర్‌లో మాస్క్ తప్పనిసరి..
- జ్వరానికి సంబంధించిన కేసులు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా మాస్క్ ధరించి, సామాజిక దూరం పాటించాలని జిల్లా యంత్రాంగం ఆదేశాలు
- పలు జిల్లాలో జ్వరం భారీన పడుతున్న వారు ఆసుపత్రులకు క్యూ

అసైన్డ్ భూములను

## పట్టా భూములు చేస్తాం. హక్కులు కల్పిస్తాం



- కలలో కూడా కననిది, బ్రహ్మం గారు సైతం చెప్పనిది..
- కేసీఆర్ చేసి చూపించారు
- కొత్త ఏడాది జనవరి నుంచి రేషన్ మీద పాత సోనా మసూరి సన్నబియ్యం ఇవ్వబోతున్నం.
- నూకలు బుక్కుమన్న బీజేపీకి నూకలు లేకుండా చేయాలన్నారు

సిద్దిపేట

బీఆర్ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తాం. హక్కులు కల్పిస్తాం. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇక్కడ రూపాయి పని చేయలేదు. ఢిల్లీ నుంచి ఏమీ తెలేదని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ బుధవారం దుబ్బాక మిరుదొడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పాల్గొని మాట్లాడారు. బీజేపీ వాడు గెలిస్తే బోరుబాయి కాడ మోటర్



## కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు అవకాశమివ్వరు

- బీసీని ముఖ్యమంత్రి చేస్తామని కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రకటించగలవా? అని ప్రశ్న
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలలకో ముఖ్యమంత్రి మారుతారని ఎద్దేవా
- కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని కేసీఆర్ కలలు కంటున్నారని సెటైర్లు

## కాంగ్రెస్ గెలుపు ఖాయం

- 80 సీట్లకు తక్కువ వస్తే దేనికైనా సిద్ధం
- కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్..
- ఎంపీగా కవితను ఓడించారని కేసీఆర్ నిజామాబాద్‌పై పగ పట్టారు
- కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసింది
- పదవి పోతుందన్న భయంతో సీఎం అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు
- వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని సీఎం కేసీఆర్ చెప్పి పదేళ్లు గడిచిందిల



నిజామాబాద్/ నారాయణ్‌ఖేడ్

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి యాత్రలో రేవంత్ మాట్లాడుతూ.. ఎంపీగా కవితను ఓడించారని కేసీఆర్ నిజామాబాద్‌పై పగ పట్టారని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు తీసుకువసానని చెప్పి గెలిచిన ఎంపీ జాడ లేకుండా పోయాడని ధర్మపురి అర్వింద్‌ను ఉద్దేశించి విమర్శించారు. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిందని రేవంత్ మండిపడ్డారు. పదవి పోతుందన్న భయంతో సీఎం అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ -మిగతా 3లో

## ఇక్కడ 651 మంది అభ్యర్థులు కోటీశ్వరులే!



- రాష్ట్రవ్యాప్తంగా వివిధ అసెంబ్లీ స్థానాలకు బరిలో నిలిచిన 1,875 మంది అభ్యర్థులు
- ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థుల సగటు ఆస్తి రూ. 3.12 కోట్లు..
- గత ఎన్నికల్లో ఇది రూ. 2.12 కోట్లు.
- అభ్యర్థులు సమర్పించిన ఎలక్షన్ అఫిడవిట్ల విశ్లేషణ ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అండ్ ఎలక్షన్ వాచ్ రూపొందించిన నివేదిక
- కోటీశ్వరులైన అభ్యర్థుల్లో బీజేపీ నుంచి 160 మంది, కాంగ్రెస్ నుంచి 149 మంది



## నేటి రాజకీయాలతో యువత తస్మాత్ జాగ్రత్త

## రోజువారి కూలీలుగా మారిన నేటి నేతలు రేపటి యువతరం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిమునుగోడు నియోజకవర్గంలో మునుగోడు ఉప ఎన్నికల నుంచి నేటి ఎన్నికల్లో రోజువారి కూలీలుగా మారిన రేపటి తరం నేతలు.! నేటి యువతరం.! రోజువారీగా ఇంటింటి ప్రచారంలో పాల్గొంటే 200/ రూపాయలు.! బహిరంగ సభలకు వెళితే 500/ రూపాయలు.! బైక్ ర్యాలీ నిర్వహిస్తే ఇద్దరికీ 1000/ రూపాయలు పార్టీ మారితే 5000/వేల రూపాయలు.! యువజన సంఘాల నాయకులకు ఒక ధర.!కుల సంఘాల నాయకులకు కుదుర్చుకున్న ధర.! స్థానిక ప్రజా ప్రతినిధులకు అదొక ధర బీరు/ బిర్యాని /మందు నిరంతర ప్రక్రియ.!నిత్యం అందుబాటులో ఉంటుంది ఇది రాజకీయ పార్టీలకు సైనికుల పనిచేస్తున్న వారి ధరల పట్టిక.! రోజువారీగా దుస్తులు మార్చినట్టు పార్టీ కండువాలు అవలీలగా మారుస్తున్న వైనం.! రేపటి గ్రామ నాయకులు వీళ్లే.! గ్రామ అభివృద్ధి చేస్తారని ప్రజలు వీళ్ళని నమ్మేది ఎలా.! వీళ్లు ఓట్లు అడిగితే వేసేది ఎలా.! పార్టీలు మారుతే నాలుగు పైసలు వస్తాయేమో గాని.! రేపు ప్రజలు మిమ్మల్ని నమ్మగలరా.! నమ్ముతారనే గ్యారెంటీ మీకు ఉందా.! ఇక పార్టీల విషయానికి వస్తే పార్టీని నమ్ముకున్న కార్యకర్త జెండాలు మోసి.! వాల్ పోస్టర్లు అంటించి.! కరపత్రాలు పంచి.! స్తంభాలెక్కి జెండాలు కట్టి.! ఫేస్ బుక్.! స్టేటస్ లో పార్టీని పెంచి పోషించి ఒక వార్డ్ మెంబర్ గా నిలబడాలన్న "ఐదు లక్షలు ఉన్నాయా "అని అడుగుతున్నారు ఒక సర్పంచ్ గా పోటీ చేయాలన్న 50 లక్షల రూపాయలు ఉన్నాయా.! అని అడుగుతున్నారు పార్టీ అధిష్టానం అవి లేనప్పుడు "డబ్బున్న డమ్మీ నాయకుల్ని"వెతికి వెతికి" తీసుకువచ్చి పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసం.! ఎమ్మెల్యే అభ్యర్థుల విషయానికి వస్తే "మన పార్టీ సిద్ధాంతాలకు "వాని సిద్ధాంతాలతో "పని లేకుండా" డబ్బు" వేదజల్లే నాయకులు వస్తే సరి" బీఫాం" చేతికి ఇవ్వడమే పనిగా పెట్టుకున్న అధినాయకత్వం.! నేటి రాజకీయాల్లో వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే వరకు డబ్బుతో ముడిపడి ఉంది.! పార్టీ పదవులు కూడా డబ్బున్నోడికి దక్కడం సర్వసాధారణమైపోయింది.! ఇది నేటి రాజకీయం.! యువత తస్మాత్ జాగ్రత్త.! ప్రజా ప్రతినిధిగా రావాలనుకుంటే డబ్బుతో రా.! ఏ పార్టీని నమ్ముకోకు.! డబ్బుంటే అధికారం నీదే అనుచరులు నివాళ్లే అధికారం నీదే రాజకీయం అంటే ఇదే. డబ్బులు తీసుకొని ఓటు వేసే ప్రజలు ఉన్నన్ని రోజులు డబ్బున్నోడిదే రాజకీయం డబ్బున్నోడిది అధికారం రాజకీయాలకు కావాల్సింది "డబ్బు డబ్బు" యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



## ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు

### పల్లె లక్ష్మణరావు గౌడ్- బద్దం ధనుంజయ గౌడ్- వేములయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిమంత్రి శ్రీనివాస్ గౌడ్ కు మద్దతు తెలిపిన తెలంగాణ గౌడ సంఘం నాయకులు మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు తెలంగాణ గౌడ సంఘం నాయకుల మద్దతు తెలిపి మంత్రి శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ కృషివల్లే కల్లు గీత కార్మికుల కోసం" గీతా భీమ"తీసుకువచ్చారన్నారు తెలంగాణలో ఉన్న గౌడన్నలు పూర్తిస్థాయిలో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపాలని గౌడ్ అన్నలకు సేఫ్టీ మోకులను ఇచ్చేందుకు కెసిఆర్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ "అభివృద్ధి సంక్షేమాని"ఓటు వేయాలని కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలోని ప్రతి జిల్లాకు గౌడ సంక్షేమ భవనంతో పాటు కోటి రూపాయలు ఇవ్వడం హర్షణీయమని అన్నారు అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు శ్రీనివాస్ గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని అబద్దాలతో తిరుగుతున్న 6 గ్యారెంటీల నాయకులను నమ్మవద్దని తెలిపారు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందజేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు



## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈసారి కృతజ్ఞత తెలుపుదాం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 22 ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను,ఆమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కృతజ్ఞత తెలుపుకుందామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,భారత్ బచావో స్టేట్ కౌన్సిల్ సభ్యులు పేట భాస్కర్ పిలుపు నిచ్చారు.బుధవారం మల్లాపూర్ మండల కేంద్రం తో పాటు ముత్యంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావుతో కలిసి భారత్ బచావో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు దఫాలుగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన కొనసాగించిందని అనగారిన వర్గాల హక్కులను, సంక్షేమ ఫలాలను అందించడంలో విఫలమైందని దళిత బంధు పేరిట ఎస్సీ కార్పొరేషన్ ఎత్తివేసిన ఘనత కేసీఆర్ దని దయ్యబట్టారు. అటు కేంద్ర ప్రభుత్వం సైతం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి రాజ్యాంగాన్ని సమూలంగా ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని పేట భాస్కర్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టిపిఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు షాహిద్ మహ్మద్ షేక్, మల్లాపూర్ అధ్యక్షులు ముద్దం చంద్రశేఖర్, గౌడ సంఘం మండల అధ్యక్షులు కోటగిరి ఆనంద్ గౌడ్.టిపిఎస్ జేఏసీ కార్యదర్శి నూతిపెల్లి రాజం,ఎంపిటిసి 2 మరిపెల్లి మల్లయ్య,చిట్టాపూర్ సర్పంచ్ కడకుంట్ల సాయి,వేంపేట ఉప సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, రజక సంఘం మండల కార్యదర్శి కదురుపాకు రాజేందర్, జిల్లా రైతు వేదిక నాయకులు ఇట్టేడి శ్రీదర్ రెడ్డి, అంబేద్కర్ సంఘాల నాయకులు రామలక్ష్మణ్,మాట్ల రాజేశ్వర్, కాశవత్తుల గంగారాం,శివరాత్రి నర్సయ్య,అరికుప్పల రాజం, ఆకుతోట భూమయ్య, హుస్సేన్,జటావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు పదిరోజులే ఉండటంతో ప్రచారంలో అభ్యర్థులు స్పీడ్ పెంచారు. చివరి దశకు చేరుకోవడంతో ఉన్న అస్త్రాలు అన్నీ వాడుతున్నారు.ఈసారి ఎలాగైనా గెలవాలని వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల వేళ మంచిగా చిల్ అవ్వొచ్చు అనుకున్న మందుబాబులకు ఎన్నికల సంఘం షాకిచ్చింది.రాష్ట్రం మొత్తం మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూతపడనున్నాయి. నవంబర్ 28, 29, 30వ తేదీల్లో వరుసగా మూడు రోజులు వైన్స్,బార్లు బంద్ చేయాలని అధికారులు ఆదేశించారు.అయితే,తెలంగాణలో ఈనెల 30వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో28 నుంచి 30 వ తేదీ వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు లైసెన్స్ దారులకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలను ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు.గత ఎన్నికలు, ఉపఎన్నికల్లో మద్యం ఏరులై పారిన సంఘటనలను దృష్టిలో పెట్టుకున్న ఎన్నికల సంఘం. ఈసారి అలా జరగకూడదని కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది.



## కుంభం గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 22యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం సిపిఐ జిల్లా నాయకులు బోడ సుదర్శన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కెసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు ఆకుల లలిత మల్లేశం కాడిగళ్ళ సునీత పరశురాములు గ్రామ శాఖ అధ్యక్షులు బరిసెట్టి వెంకటేశం వార్డు సభ్యులు మేడబోయిన మమత మల్లేష్ జక్కల పద్మ నరసింహ కాడిగళ్ళ మమత కుమార్ యూత్ అధ్యక్షులు పోషబోయిన నరేష్ యూత్ ఉపాధ్యక్షులు వోళ్లెం నరేష్ నాయకులు జక్కల రోశయ్య చిలుముల రవీందర్ రెడ్డి చిలుముల చంద్రకళ చిలుముల నరేందర్ రెడ్డి బొడ్డు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 22యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,సీనియర్ నేత వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వనగంటి వెంకటేష్ యాదవ్ తో పాటు పలువురు గ్రామ ముఖ్యనేతలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు,భువనగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో వీరంతా బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు,చేరిన వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టిపల్లి పరమేష్ గౌడ్, మహమ్మద్ బాబా, గంగదారి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయగిరి లింగస్వామి,బండారి మధు,చింతకాయల మహేష్,దుబ్బ నాగార్జున్,బొడ్డుపల్లి మధు,తదితరులున్నారు,ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన తమకు గుర్తింపు లేకపోవడంతో పాటు అనేక రకాలైన అవమానాలు ఎదురవుతుండడడంతో పార్టీకి రాజీనామా చేశామని వనగంటి వెంకటేశ్ పేర్కొన్నారు,రానున్న ఎన్నికల్లో భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో పహిల్వాన్ పురం గ్రామ సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి అభివృద్ధి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కే సాధ్యం కాంగ్రెస్ నేత పాశం శివానంద్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను వెంటనే అమలవుతాయని తెలిపారు పాశం శివానంద్ భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు పాశం శివానంద్ భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



## ఫైళ్ళగెలుపు కోసం వారి సతీమణి వనితరెడ్డి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 22యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గొల్నేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారి సతీమణి ఫైళ్ళ వనిత రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు,గడప గడపకు తిరుగుతు కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే ఫైళ్ళశేఖర్ రెడ్డి10ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం కొనసాగించారు, రాబోయే రోజుల్లో భువనగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రతి ఒక్క ఓటరు కోరారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ,మల్లయ్య గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారం లో జోరు పెంచిన బిఆర్ఎస్ కార్యకర్తలు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ లోని మూడో వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృతంగా పర్యటించి కారు గుర్తుకు ఓటు వేసి నకిరేకల్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మూడో వార్డులోనే అధిక నిధులు కేటాయించి మూడో వార్డు అభివృద్ధికి కృషి చేశారని మా ఓటు కారు గుర్తుకు వేసి మరోసారి చిరుమర్తి లింగయ్య గెలిపించుకుంటామని మూడో వార్డు ఓటర్లు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో జడల ఆది మల్లయ్య యాదవ్, శేపూరి రవీందర్,కూరెళ్ళ లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి,గుండెబోయిన సైదులు,మెండే సైదులు,జమాండ్ల శ్రీనివాసరెడ్డి,జిట్ట బొందయ్య,సామ వెంకట్ రెడ్డి, జడల రాజీవ్ యాదవ్,యాదగిరి,పాల బిక్షం, పబ్బం సత్యనారాయణ, మందడి జనార్దన్ రెడ్డి,పోలేపల్లి సత్యనారాయణ,కమ్మం పాటి నరసింహ,కోమటిరెడ్డి అశోక్ రెడ్డి,ఆగు అశోక్,ఆవుల ఆనంద్, చిత్రగంటి ప్రవీణ్,ఎండి యాసిన్,జోగు శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు 8వ వార్డు లో చిరుమర్తి లింగయ్య మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో వార్డు కౌన్సిలర్ జిట్ట పద్మ బొందయ్య మరియు కోఆప్షన్ సభ్యులు జమీరుద్దీన్ సమక్షంలో ప్రచారం చేయడం జరిగినది ఇందులో వార్డు సభ్యులు జంగయ్య ,కమరుద్దీన్, చిన్న లింగయ్య , శివ ,ముజురుద్దీన్ సైదులు, కలీం ఆఫీస్ ,అజీమ్ మహమ్మద్ ,ఇబ్రహీం, నవీన్ ,జిట్ట యాదయ్య ,జిట్ట నరసింహ, ఏ కార్ యాదయ్య, ఎం కిషోర్ ,కిరణ్ ,కృష్ణ శ్రీకాంత్, శ్రీధర్, మల్లయ్య ,ప్రచారం చేసినారు



## మండలంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కారు

## ల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 22యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలైన పైల్వాన్ పురం,టేకుల సోమవారం,పొద్దుటూరు,మాందాపురం, గ్రామాలలో బుధవారం భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డి ప్రచారం జన ప్రభంజనంల కొనసాగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పాలకులు తెలంగాణను సర్వనాశనం చేశారని కరెంటు లేక రైతులు అనేకమంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలంగాణ ప్రభుత్వం వచ్చినాక కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యాయి అని 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కేసీఆర్ కి దక్కిందని అన్నారు,మరొకసారి మమ్మల్ని ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్ రెడ్డి, వంగాల వెంకన్న గౌడ్, తుమ్మల వెంకట్ రెడ్డి, సుర్కంటి వెంకట్ రెడ్డి,సాగర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, వలమల్ల కృష్ణ,కుసంగి రాములు,పడమటి మమత,చెరుకు శివయ్య దేగల పాండు కీసర్ల సత్తిరెడ్డి కిరణ్ రెడ్డి పబ్బు నరసింహ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిపిఎం ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం సమక్షంలో చేరిక

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 22యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన పలువురు సిపిఎం నాయకులు గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కంచి రాములు ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో సిపిఎం ను వీడి కాంగ్రెస్ పార్టీలోచేరడం జరిగింది,కాంగ్రెస్ లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, చేరినవారు పైళ్ల శేఖర్ రెడ్డి,బుగ్గ శ్రీనివాస్, కొంతం తిరుమల్ రెడ్డిలు చేరారు,ఈ చేరికల కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి,చిలుగూరి సత్తిరెడ్డి, గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు,కొంతం వెంకట్ రెడ్డి,పులిగిల్ల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కంబాలపల్లి పరమేష్, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కుల వృత్తులకు జీవం పోసింది కేసీఆర్ ప్రభుత్వమే

### బద్దం ధనంజయ గౌడ్

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులకు జీవం పోసింది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు బద్దం ధనంజయ్ గౌడ్ తెలంగాణలోని ప్రతి జిల్లాకు గౌడ సంక్షేమ భవనంతో పాటు కోటి రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు కల్లుగీత కార్మికుల మరణాలు అరికట్టాలని పొట్టి" తాటి" ఈత చెట్లు నాటారన్నారు ప్రతి సంవత్సరం 20 కోట్ల రెంటల్స్ మాఫీ చేస్తున్న ప్రభుత్వమని 103 కళ్ళు సొసైటీలు తెరిపించిన ఘనత కేసీఆర్ దేనిని అన్నారు కల్లు గీత కార్మికుల కోసం 50 సంవత్సరాలకే ఆసరా పెన్షన్ గీత బీమా.! ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు హరితహారం లో భాగంగా ఈత తాటి వనాలు ఏర్పాటు చేసి నాలుగు కోట్ల చెట్లు నాటారన్నారు గౌడన్నల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం ముందుందని తెలిపారు కెసిఆర్ ప్రభుత్వం "హైట్రిక్" విజయం అందుకోగానే గౌడ్ అన్నలకు సేఫ్టీ మూకులు అందజేస్తారని అన్నారు తెలంగాణలో ఉన్న గౌడ్ అన్నలు పూర్తిస్థాయిలో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ్ గౌడ్



## కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ నాలుగో వార్డుకు చెందినా లారీ మెకానిక్ వర్కర్స్ కాంగ్రెస్ పార్టీలో చేరారు...చిట్యాల మున్సిపాలిటీ ఛైర్మెన్ గౌరవ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి సాదరంగా కండువా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి లోకి ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, మైనార్టీ నాయకులు ఎండి మూబీన్,ఇబ్రహీం,గంట శ్రీనివాసరెడ్డి,నూర్ పాష, షకీల్ ,రవితేజ రెడ్డి,ఎండీ. నాజిరొద్దిన్,పాషా, అక్బర్,అన్వార్,ఆస్లామ్ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల అర్బన్ మండలంలో జోరుగా బీఆర్ ఎస్ ప్రచారం

వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి:నవంబర్ 22:జగిత్యాల అర్బన్ మండలంలోని హస్నాభాద్ గ్రామం లో జగిత్యాల ఎమ్మెల్యే బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా సంజయ్‌కుమార్ బుధవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి చేసిన అభివృద్ధి పనులు అందించిన సంక్షేమ కార్యక్రామల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు గ్రామానికి చెందిన బి అర్ ఎస్ కార్యకర్త బత్తుల రాజీ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఈకార్యక్రమంలోమండలగ్రామనాయకులుమహిళలు యువకులు రైతులు పాల్గొన్నారు



## బీజేపీ కి అధికారం ఇస్తే క్వింటాలు వడ్లకి 3100/

### ఆడబిడ్డ భరోసా కింద 2 లక్షల ఫిక్సుడు డిపాజిట్

### జగిత్యాల బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్/బీర్పూర్ ప్రతినిధి నవంబర్ 22గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటువృద్ధులకు ఉచితంగా కాశి, అయోధ్య దర్శనంఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో కోట్లా రూపాయల అవినీతిఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అంధకారంలో ఉంచితే, స్వారాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ ప్రభుత్వం కేవలం బుస్వాముల, దొరల కుటుంబాలకు దోచిపెడుతూ నిరుపేద, మధ్యతరగతి రైతులను మోసం చేస్తుంది అని బీజేపీ పార్టీ అభ్యర్థి డాక్టర్ బోగా శ్రావణి విమర్శించారు. బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం, కమ్మునూర్, మంగేలా, కండ్లపెల్లి, చర్లపెల్లి, రంగసాగర్ గ్రామాల్లో గడప గడపకు బీజేపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా బోగా శ్రావణి మాట్లాడుతూ బీజేపీ పార్టీకి అధికారం ఇస్తే క్వింటాలు వడ్లకి 3100 మద్దతు ధర ఇస్తామని దీనివల్ల ఎకరానికి 25 వేల నుండి 30 వేల వరకు లాభం చేకూరుతుంది అని వివరించారు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేసి వీసాలు, ఉద్యోగాల పేరిట జరుగుతున్న మోసాలని నిలువరిస్తాం అని తెలియజేసారు. అపుడే పుట్టిన ఆడబిడ్డలకు ఫిక్స్డ్ డిపాజిట్ చేసి 21 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత 2 లక్షలు ఆ అమ్మాయి ఖాతలో జమచేయడం జరుగుతుంది అని అలాగే వృద్ధులకు కాశి, అయోధ్య దర్శనం ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా కల్పిస్తాం అని హామీ ఇచ్చారుకమ్మునూర్, మంగేలా, రంగసాగర్ గ్రామాల్లోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులా పేరుతో దాదాపు 10 కోట్లకు పైన బి ఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారు కాని ఆ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వాళ్ళ గోదావరి పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు మేలు చేయలేకపోయారు అని విమర్శించారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి, జెనరల్ సెక్రటరీ ఆడెపు రమేష్,ప్రధాన కార్యదర్శి అప్పల జెలెందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ, సీనియర్ నాయకులు ఆడెపు నర్సయ్య,మామిడిపెల్లి లింగన్న, సబ్బ దేవరాజం వినోద్ రంజిత్ రవిచంద్ర శేఖర్ వరుణ్ శ్రీరామ్ వంశీ రాజశేఖర్ విక్రమ్. బూత్ ప్రధాన కార్యదర్శి పెరిక వెంకటేశం పస రంజిత్,దుర్గం ఎమ్మెస్,బసనవేని మహేందర్,తాటి తిరుపతి,గణేష్, కిరణ్, మహేందర్,రాజు,కళ్యాణ్, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



## రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ కు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు

### దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ సంస్థగా గుర్తింపు పొందినందుకు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు కైవసం



సికింద్రాబాద్ ,వార్త మిర్రర్ నవంబర్ 22... తార్నాక లో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ కు ఇంటర్నేషనల్ అవార్డు వరించింది.ఈ అవార్డు ను తీసుకున్న మొదటి రియల్ సంస్థ గా నిలిచింది. దుబాయ్ లో జరిగిన సమావేశంలో ఈ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. ఎస్ రాజు ఈ అవార్డును దుబాయ్ ప్రభుత్వ మంత్రి షేక్ మన్సూర్ అలీ ఖాన్ చేతుల మీదుగా అందుకున్నారు. రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ భారత్ లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ గా గుర్తించడం జరిగింది. ఈ అవార్డు అందుకోవడం తో తార్నాక లోని రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ కార్పొరేట్ ఆఫీస్ లో సంబరాలు అంబరాన్ని అంటాయి. సేల్స్ డైరెక్టర్ సునీత, అడ్మిన్ రజని, మార్కెటింగ్ డైరెక్టర్ ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరిపించారు. ఈ సంస్థకు ఇంటర్నేషనల్ అవార్డు రావడం గర్వంగా వుందని చైర్మన్ అండ్ ఎండి ఎస్.ఎస్ రాజు తెలిపారు. 12 సంవత్సరాలుగా నీతి, నిజాయితీగా వినియోగదారులకు సేవలందిస్తూ వారి గుండెల్లో వుండి పోవడం సంతోషంగా ఉందన్నారు. గత సంవత్సరం కూడా రియలిస్టేట్ యంగ్ అచీవర్ అవార్డు కూడా లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్, మార్కెటింగ్ అసోసియేట్స్ పాల్గొన్నారు.



## బీర్పూర్ మండలంలో బిజెపిలోకి భారీగా చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల బి జె పి ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగశ్రావణి

వార్త మిర్రర్ రాయికల్/బీర్పూర్ ప్రతినిధి నవంబర్ 22 బీర్పూర్ మండలం కందనకుంట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ ఉప సర్పంచ్ ఎదుల లావణ్య మరియు ఒడ్డెర కాలనీ కి చెందిన 60 మంది యువకులు మహిళలు భారత ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీర్పూర్ మండల్ అధ్యక్షులు మ్యాడా జనార్దన్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగశ్రావణి..తుంగూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యూత్ లీడర్స్, కమిటీ మెంబర్స్ 30 మంది యువకులు భారత ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీర్పూర్ మండల్ అధ్యక్షులు మ్యాడా జనార్దన్, ఐటి సెల్ జాయింట్ కన్వీనర్ భూమేశ్వర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగశ్రావణి...ఈ కార్యక్రమంలో జెనరల్ సెక్రటరీ ఆడెపు రమేష్,ప్రధాన కార్యదర్శి అప్పల జెలెందర్,సీనియర్ నాయకులు ఆడెపు నర్సయ్య,మామిడిపెల్లి లింగన్న,శక్తి కేంద్రం ఇంచార్జ్ పెండ్యాల ప్రతాప్,శ్రీకాంత్,భీమన్న, నర్సయ్య,డొల్లయ్య,నాయకులు కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



## కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం

### సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగ పాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22... కుటుంబ పాలనకు చరమగీతం పాడుదామని సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తార్నాక డివిజన్ లోని చింతల్ బస్తీ, తార్నాక, గోకుల్ నగర్, సండే మార్కెట్, నాగార్జున నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో మేకల సారంగా పాణి పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా వ్యతిరేక పాలనను అవలభిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.బిజెపి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం పెద్ద పీఠ వేసినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,ఈసారి బిజెపి ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు.బీసీ ల పక్షపాతి మోడీ అని, తెలంగాణ లో బిజెపి బీసీ ముఖ్యమంత్రి ని ప్రకటించడం హర్షణీయం అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో బిజెపి జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తార్నాక డివిజన్ అద్యక్ష్యులు రాము వర్మ, వేణు యాదవ్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, సుబ్బారావు, ప్రకాష్, అనిత,అనూష, జమ్మికుంట వేణు, సరోజ, తార్నాక డివిజన్ అధ్యక్షురాలు సత్యవతి, జ్యోతి, శారద, శ్యామల, సుధ, శ్రీదేవి, శాంతి తో పాటు పలువురు పాల్గొన్నారు.



## కొండకల్ గ్రామంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటి పథకాల కరపత్రాల పంపిణీ

శంకర్‌పల్లి: నవంబర్ 22:( వార్త మిర్రర్ న్యూస్ ): శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో సర్పంచ్ లావణ్య కాషినాథ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల పత్రాలను పంపిణి చెసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చేవెళ్ల గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు పార్టీ విలెజ్ ప్రసిడెంట్ రామ్ లక్ష్మణ్, పార్టీ సినియర్ నాయకులు శివాజి, పెంటయ్య, అశోక్, యాదయ్య, మల్లెష్, ఉమకాంథ్, వెంకట్ రాజు , ప్రశాంత్, చింటూ పాల్గొన్నారు



## తులేకలన్ గ్రామంలో గడప- గడపకు బీఆర్ ఎస్ ఎన్నికల ప్రచారం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 22 ఇబ్రహీంపట్నం మండలం తులేకలన్ గ్రామంలో రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా కోనసాగుతున్న ఇంటింటి బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం. కారు గుర్తుకు ఓటు వేసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని, చేసిన అభివృద్ధి ని రూపొందించిన మేనిఫెస్టోను వివరించడం జరిగింది. ఇబ్రహీంపట్నం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిలకల బుగ్గరాములు, సర్పంచ్ చిలుకల యాదగిరి అన్న, ఎంపిటిసి నాగటి నాగమణి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల విజయ రంగారెడ్డి, వార్డ్ మెంబర్లు బాకారం మల్లారెడ్డి ప్రేమలత, పంబలి నాగేష్, సామ జంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అంజయ్య , వెంకటేష్ ,గోవర్ధన్, జనార్ధన్, భాష, నరేష్, శంకర్,జోగయ్య, రమేష్, వెంకటేష్, సత్యనారాయణ, యాదగిరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూములకు సాగు నీటికి సిస్తు వసూలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే

### 24గంటల కరంటు నీళ్ళిచ్చిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

### ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్



వార్త మిర్రర్ జగిత్యాల జిల్లా ప్రతినిధి: నవంబర్ 22: కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి భూ సిస్తూ, నీటి పన్ను వసూలు చేశారని తెలంగాణ పాలనలో 24 గంటల కరెంట్ సాగునీటిని ఇచ్చిన రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపెల్లి, మోరపెల్లి, చల్‌గల్, చర్లపెల్లి హస్నాబాద్ గ్రామాల్లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకంటె ముందు హైద్రాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా కేంద్రప్రభుత్వం ప్రకటించిందని, అటువంటి పరిస్థితి నుండి నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నంపెట్టే రాష్ట్రంగా ఎదగడానికి కారణం సీఎం కేసీఆర్ చలవే అన్నారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత కరంటు సరఫరా చెరువులకు పూర్వవైభవం తీసుకురావడంతో భూగర్భ జలమట్టం పెరుగడం ప్రాజెక్టుల ద్వారా నీటి సరఫరా చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నేడు భూమికి బరువయ్యేలా పంటలు పండుతున్నాయన్నారు వరి కోతల సమయం కావడంతో ఎక్కడ చూసినా ధాన్యపు రాశులే కనపడుతున్నాయన్నారు తాటిపెల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువకు మోటర్లు పెట్టుకొని పంటలకు నీరు పెట్టుకుంటుంటే అధికారులు కరంటు కట్ చేశారని కరంటు పునరుద్దరించాలంటూ మీతో పాటు నేను కూడా రోడ్డుపై బైఠాయించానని విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెల్లడంతో రైతులు రాష్ట్రంలోని ఏ కాలువకు మోటర్లు పెట్టుకున్నా కరంటు కట్ చేయవద్దని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు గతంలో కాంగ్రెస్, బీజేపీల పాలనను చూసింద్రు...వాల్ల పాలనలో వ్యవసాయానికి కరంటు ఎట్టించ్చింద్రో కూడా చూసింద్రు ఎన్ని కష్టాలు పడ్డరో గుర్తుంచుకోవాలని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ వ్యవసాయానికి కరంటు ఎట్లిస్తున్నరనే విషయాన్ని పరిశీలించాలన్నారు. 24 గంటల కరంటుతో రాత్రి పూట పంట పొలాల కాడికి పోవాల్సిన పరిస్థితిని సీఎం కేసీఆర్ తప్పించాడని దీంతో రైతులు రాత్రి సమయాల్లో కుటుంబంతో కలిసి గడుపుతున్నారని, కరంటు పోతుందనే రంది లేకుండా పొద్దుననే పనిచేసుకుంటున్నరు వీలైతే వేరే పనులకు సైతం వెలుతున్నారని వ్యవసాయానికి 3గంటల కరంటు సరిపోతుందని 10హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని మూడు గంటల కరంటు సరిపోతుందా10హెచ్‌పీ మోటర్లు రైతులకు భారం కాదా అని ఆలోచించాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మల్లీ కరంటు కష్టాలు తప్పవన్నారు భూములకు తహసీల్ వసూలు చేసి, సాగు నీటికి శిస్తులు గుంజి సర్కారు నుండి పైసా సాయం చేయిన కాంగ్రెస్ పార్టీ నేడు ఆడబిడ్డల వివాహాలకు తులం బంగారం ఇస్తామని ప్రచారాలు చేస్తున్నారని వాల్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకియ్యలేదని కేవలం అధికారం కైవసం చేసుకోవడానికి మాత్రమే దొంగ హామీలు ఇస్తున్నారని వారి మాయలో పడొద్దన్నారు రూ 200ఉన్న ఆసరా పెన్షన్‌ను తొలుత వెయ్యికి ఆ తర్వాత రూ 2వేలకు పెంచామని త్వరలోనే 5వేలకు పెంచుతామని దివ్యాంగులకు కూడా 6వేలు చేస్తామని, సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు రూ. 3వేల పెన్షన్‌ను, భూమిలేని నిరుపేదలకు రైతు బీమా తరహాలోనే 5లక్షల ఉచిత బీమాను అందిస్తామని రేషన్ ద్వారా సన్నబియ్యం అందిస్తామని 400కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామన్నారు హామీలన్నీ అమలు చేసిన తర్వాతనే మళీ ఓట్లు అడుగుతామన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులను ఆర్థికంగా వృద్దిలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఆడబిడ్డల పెండ్లిలకు కళ్యాణ లక్ష్మీ పథకాన్ని ప్రారంభించి తొలుత 50వేలు ఆ తర్వాత 75వేలు ఇప్పుడు లక్ష రూపాయలు అందిస్తున్నామని అ తర్వాత కళ్యాణలక్ష్మీ పథకాన్ని బీసీలకు అగ్రవర్ణపేదలకు సైతం అమలుపర్చామన్నారు 50యూనిట్లు ఉచిత కరంటు ఉండగా, దీనిని 100 యూనిట్లకు పెంచామని దళితులను మరింత అభివృద్ది చేసేందుకు దళిత బందు పథకాన్ని అమలుపర్చామన్నారు మంచినీల్ల బావి నుండి చల్‌గల్ వరకు గల జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిని సైతం నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి నాలుగు లైన్ల నిర్మాణానికి నిధులు తెచ్చామని, రోడ్డు పనులు సైతం ప్రారంభయయ్యాయన్నారు రానున్న కాలంలో అర్హులైన ప్రతి దళితు కుటుంబానికి దళితబంధు అమలు చేస్తామన్నారు జగిత్యాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని రోడ్లు వేశామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశానన్నారు జగిత్యాల నుండి కిష్టంపేట వరకు రోడ్డు బాకీ పడిందని మల్లీ గెలిపిస్తే కిష్టంపేట రోడ్డును సైతం వేయిస్తానన్నారు. కార్నర్ మీటింగ్‌కు వచ్చిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు గ్రామ మహిళలు, గ్రామస్థులు మంగళహారుతులు డప్పు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు



## మెట్టుగూడలో కిడ్స్ పై కార్ల షోరూం ప్రారంభం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22.. పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటపాటలు ఎంతో దోహదపడతాయని ఈస్ట్ జోన్ ఏసిపి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మెట్టుగూడ ప్రధాన రహదారిలో చిన్నపిల్లల విద్యుత్ వాహనాల ఆట వస్తువుల షోరూ%శీ%ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు విద్య తో పాటు అదే విధంగా ఆటపాటలు పిల్లల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఆట వస్తువులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయాన్ని పిల్లలకు ఆడుకోవడానికి కేటాయించాలని ఆయన కోరారు.ఆటపాటల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజంతో ఆనందిస్తారని తెలిపారు. అనంతరం సహన ట్రేడింగ్ కిడ్స్ పై సీఈవో భాగ్య సుబ్రహ్మని నాయుడు,మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వరయ్య, తిరుపతి, లు మాట్లాడుతూ చిన్నారులకు విద్యుత్ వాహనాలను ఆటోల కొరకు అందించేందుకు ఈ సంస్థను 2018లో నెలకొల్పామని తెలిపారు. ఇప్పటివరకు మొదటగా పంజాగుట్టలో భారీ షోరూం నెలకొల్పగా రెండవ షోరూమ్ ని మెట్టుగూడలో నెలకొల్పడం జరిగిందన్నారు.పేద మధ్య తరగతి వర్గాల వారు కొనే విధంగా అందుబాటు ధరల్లో ఐదు వేల నుండి మొదలుకొని యాభై వేల వరకు విద్యుత్తు వాహనాలు విక్రయిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లాలాగూడ ఎస్ హెచ్ ఓ మధులత,యువాన్సు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ ఎస్ పాలనలో సర్పంచులు పుస్తెలుతాకట్టు పెట్టుకున్నారు

## మల్ రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి.

## గిరిజనుల అభివృద్ధి కోసం బిజెపి సమగ్ర ప్రణాళికలు

వార్త మిర్రర్ యాచారం, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 22యాచారం మండలంలోని నానక్ నగర్, తాటిపర్తి, కుర్మిద్ధ, సింగారం, చింతుల్ల, ధర్మన్నగూడ, చౌదర్ పల్లి, నందివనపర్తి, మల్కోజిగూడ,యాచారం,గున్ గల్, గడ్డమల్లయ్యగూడ తదితర గ్రామాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలు ప్రచార యాత్రకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారు. అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో పార్టీలకు మనం అవకాశం ఇచ్చామని, మన దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన నరేంద్ర మోదీని బలపరిచేందుకు బీజేపీ ఓటు వేయాలని కోరారు. దేశంలో సమూల మార్పు కావాలంటే బిజెపినే గెలిపించుకోవాలన్నారు. తనకు ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికి మంచిరెడ్డి 15 ఏండ్లు పాలించాడు. అసైన్డ్ భూములు, పట్టా భూములు పేదల దగ్గర బెదిరించి కొనుక్కొని వాటిని కోట్లకు అమ్ముకుంటున్నాడు. ఇప్పుడు అవన్నీ కుమ్మరించి మళ్ళీ గెలిచే ప్రయత్నం చేస్తున్నాడని, నియోజకవర్గంలో అతని ఆటలు సాగవని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంగారెడ్డి మల్ రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఎంపిపి కొప్పు సుకన్య భాషా మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఆరాచకాలే కేసీఆర్ ను ఇంటికి సాగనంపుతాయని అన్నారు. యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవినీతిపరులకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని, ప్రజలు ఎప్పుడో కాంగ్రెస్ ని మరిచిపోయారని, పెయిడ్ మీడియాతో సామాజిక మాధ్యమాల్లో ఊదరగొట్టినంత మాత్రాన ప్రజల్లో ఉన్నట్టు కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్ యాదగిరి రెడ్డి, బూడిద నర్సింహ్మా రెడ్డి, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, గోగికార్ రమేష్, బాలవర్ధన్ రెడ్డి, నాగిని యాదయ్య, వి కృష్ణ, శ్రీధర్ గౌడ్, మాధవాచారి, అంబోజు జగదీష్, వన్నెవాడ రవీందర్ రెడ్డి, సాటు మహేష్, సాటు మల్లేష్, నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం కొట్లాడినందుకే

## నాపై కేసులు: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్

శంకర్‌పల్లి: నవంబర్ 22: ( వార్త మిర్రర్ న్యూస్): ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం కొట్లాడే వారిపై కేసులు ఉంటాయని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీమ్ భరత్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలను ఓటర్లకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాశెట్టి మోహన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం కోట్లాడే వారిపై కేసులు ఉంటాయని, తనపై 11 కేసుల్లో శిక్ష పడ్డ కేసులు లేవని తెలిపారు. నాపై కేసులున్నాయని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేయడం సిగ్గుచేటాన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలని, ప్రజలను మెప్పించి ఓట్లు అడగాలని సూచించారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చెప్పుకుని ఓట్లు అడిగితే బాగుంటుందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ హయంలో టీటీడీ బోర్డు మెంబర్ గా ఉన్న కాలె యాదయ్య టికెట్లు, లడ్డూలు, కంది పప్పు అమ్ముకున్న కేసులున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి వెంచర్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు విల్లాలు ఉన్నాయన్నారు. సైకిల్ మోటర్ లేని వ్యక్తి విమానం కొనేస్థాయికి ఎదిగాడని తెలిపారు. చేసిన పనులు చెప్పుకుంటూ ఓట్లు అడగాలని ఇతరులపై కేసులున్నాయని చెప్పుకుని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ పార్టీ వై ప్రకాష్, నాయకులు శశికాంత్, ప్రవీణ్, సర్తాజ్, షరూ, కృష్ణారెడ్డి, రామకృష్ణ ఉన్నారు.

# బీజేపీ ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టో విడుదల



### ప్రజా కాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మ్యానిఫెస్టో మాత్రమే

### కోర్టు కేసులు, తప్పుడు జీవోల సాకుతో

### హామీలను నెరవేర్చని వారికి తగిన బుద్ధి చెప్పాలి

### హయత్‌నగర్‌లో ఆడిటోరియం ఏర్పాటుకు కృషి

### కబ్జాల బారి నుంచి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ

### కార్పొరేటర్లతో కలసి లోకల్

### మ్యానిఫెస్టోను విడుదల చేసిన సామ రంగారెడ్డి

ఎల్బీనగర్ ,22 నవంబర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి లేకుండా అర్హులైన అందరికీ చేరువయ్యేలా చేయడమే బీజేపీ లక్ష్యమని ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. బుధవారం ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నియోజక వర్గంలోని కార్పొరేటర్లతో కలసి సామ రంగారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి ఎల్‌బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలు మాయ హామీల కరపత్రాలన్నారు. క్షేత్ర స్థాయిలోని ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మ్యానిఫెస్టో మాత్రమే అన్నారు. రాష్ట్ర మ్యానిఫెస్టోలోని హామీలను నెరవేర్చడంతో పాటు నియోజకవర్గ స్థాయి, డివిజన్ స్థాయి సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఎల్‌బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోను విడుదల చేశామన్నారు. ఈ మ్యాని ఫెస్టోను కూడా క్షేత్ర స్థాయిలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర మ్యానిఫెస్టోలోని హామీలతో పాటు ఎల్‌బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోలోని హామీలను కూడా కార్పొరేటర్ల సహకారంతో నెర వేరుస్తానని సామ రంగారెడ్డి అన్నారు. బీజేపీ కార్పొరేటర్లు తమ తమ డివిజన్‌లలో సమస్యల పరిష్కారానికి పోరాడు తున్నప్పటికీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కొరకు వాటిని అడ్డుకుంటూ తన ఇమేజ్‌ను పెంచు కోవడానికి ఎలాంటి కుటిల యత్నాలు చేశాడో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజాసేవ చేయడానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని, జీహెచ్‌ఎంసీ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపిస్తే, కార్పొరేటర్లతో కలసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నిధుల్లో అధిక భాగం కనీస మౌలిక వసతులు లేని శివారులోని నూతన కాలనీతో పాత కాలనీల్లో ఎప్పటి నుంచో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కేటాయిస్తానన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా అందరికీ సమన్యాయం జరిగేలా చూస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చంద్రా గార్డెన్ నుంచి సాగర్ రింగు రోడ్డు వరకు, సాగర్ రింగు రోడ్డు నుంచి నాగోల్ వరకు యూజీడీ, స్ట్రామ్ వాటర్ ప్రధాన పైప్‌లైన్లను రోడ్లు ధ్వంసం కాకుండా టన్నెల్ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పైప్‌లైన్ వల్ల హయత్‌నగర్, నాగోల్, మన్సూరాబాద్, బీయన్‌రెడ్డినగర్, కొత్తపేట డివిజన్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా హయతనగర్ ఆర్టీసీ బస్టాండ్ వెనక గల ఖాళీ స్థలంలో ఆడిటోరియం ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జాకు గురికాకుండా పరిరక్షించి, సుందరీ కరణకు చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలను పరిరక్షించి ప్రజా అవసరాల కోసం వినియోగిస్తామన్నారు. సర్వే నెం.58 ఫత్తులగూడలోని నిరుపేదలందరికీ ఇంటి స్థలం పట్టాలు ఇప్పిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తీర్చడం కొరకు సుష్మా చౌరస్తా నుంచి కామినేని చౌరస్తా వరకు యుద్ధ ప్రాతిపదికన 100 ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టి, రోడ్డు విస్తరణలో భూమి పోయిన వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన వీరన్నగుట్ట శివాలయాన్ని నియోజక వర్గంలోని ప్రజలు అందరూ దర్శించే విధంగా ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు. హయత్ నగర్-ఇంజాపూర్ రోడ్డు మరియు హయత్‌నగర్-సాహెబ్‌నగర్-బీయన్‌రెడ్డినగర్ రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. లోపభూయిష్ట జీవోలతో మభ్యపెడుతున్న వారికి భిన్నంగా రిజిస్ట్రేషన్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. వరద ముంపు కాలనీల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. నూతనంగా వెలసిన కాలనీల్లోలో వోల్టేజి సమస్య పరిష్కారం కొరకు పెరిగిన జనాభాకు అనుగుణంగా సబ్ స్టేషన్ల ఏర్పాటు కొరకు చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల సమస్య పరిష్కారం కొరకు, అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేయడం కొరకు అన్ని డివిజన్లలోని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వృద్ధుల సంక్షేమం, రీక్రియేషన్ కొరకు అన్ని డివిజన్లలో సీనియర్ సిటిజన్ల భవన నిర్మాణాలు చేపడతామన్నారు. నియోజక వర్గంలోని అన్ని హాస్పిటళ్లలో సౌకర్యాలు కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజిలను అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో శుద్ధమైన మంచినీటిని అందించడం కొరకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డిలతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి మంచి ఆదరణ... అభ్యర్థి ఆదమ్ సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22... సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజలు మంచి ఆదరణ చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనివాస్ నగర్, షాబాజ్ గుడా, సౌరాల బస్తి, తదితర బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆద%శీ% సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ తనను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగిందన్నారు. ప్రజలు స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని గెలిచిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆదం సంతోష్ కుమార్ వారికి హామీని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలను ప్రజలు నమ్ముతున్నారని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. తనను గెలిపిం చాలని కోరుతూ ఇంటింటికి మేనిఫెస్టో బ్రోచర్లను పంపిణీ చేసినట్లు ఆదం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి కృష్ణ, అనిల్, షకీల్, వైదుద్దీన్ అభిషేక్ రవి వెన్ను నర్సింగ్ రావు, సాదిక్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కి ఓటు వేయండి ? కాటేసే కాంగ్రెస్ కి కాదు

### బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

వార్తమిర్రర్, మంచాల ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 22ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల మండలంలో గులాబీ దండు ప్రచారం వేగంగా కొనసాగుతోంది. బుధవారం ఉదయం నుండి మంచాల మండలంలోని వేంకటేశ్వర తాండ, దాద్ పల్లి, చీదేడు, రంగాపుర్, ఎల్లమ్మతాండ, బోడకొండ, లోయపల్లి తదితర గ్రామాలలో రోడ్ షో నిర్వహించి ప్రసంగించిన భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి.ఈ సందర్భంగా మంచిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సేవకుడని, అత్యధిక పించన్లు ఇచ్చి వృద్ధులను ఆదుకుంటున్నారని, రైతు బంధు తో రైతులకు సహాయ పడుతున్నారని, దళిత బంధు ద్వారా దళితుల కుటుంబాలను ఆదుకుంటున్నారని, ఇలా చెప్పుకుంటే అన్ని వర్గాలకు అండగా నిలబడుతున్నారని గత ప్రభుత్వాలకు అవకాశమిచ్చినా ఏమి చెయ్యలేక విఫలమయ్యాయని అన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు,అద్దంలా మెరిసే రహదారులు, రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ , వృద్ధాప్య, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు సకాలంలో అందిస్తూ ప్రజల మనసుల్లో కేసీఆర్ దేవుడయ్యాడని ఆయన పేర్కొన్నారు. జరిగిన అభివృద్ధి అంతా మీ కళ్ళముందే ఉందని ఒక్కసారి గత ప్రభుత్వాలు ఏం చేశాయి ఈ ప్రభుత్వం ఏం చేసింది బేరీజువేసుకొని కారు గుర్తుపై ఓటు వేసి మరొక్కసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై రంగాపూర్ నివాసులు మంచాల మండల సీనియర్ నాయకులు కుకుడాల మాధవరెడ్డి, మహిపాల్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి తదితరులు మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఆయా గ్రామాలలో ఉన్న భూ సమస్యలపై మంచిరెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మంచాల మండల అధ్యక్షుడు చీరాల రమేష్,ఎంపీపీ వెంకటేష్ గౌడ్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు యువజన నాయకులు ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## గల్ఫ్ నుండి కుళ్లిన మృతదేహాలు కాకుండా చిరునవ్వు మొఖం రావాలి

### గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు, సుగర్ ఫ్యాక్టరీ తిరిగి ఓపెన్ చేయడమే నా ధ్యేయం చెన్నమనేని శ్రీనివాస్ రావు

### కొడుకు ఎమ్మెల్యే సీటుకు అడ్డు రాకూడదని సొంత పార్టీ కార్యకర్తలను ఎదగనివ్వని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

### అమ్మమ్మ ఊరు అంటున్న అరవింద్ మోడీతో పసుపు బోర్డు మాట చెప్పించి, అడ్రస్ లేని గెజిట్ రిలీజ్ చేసి పసుపు మద్దతు ధర మరిచి ఓట్లు ఎలా అడుగుతున్నావ్

### ఎలక్షన్ కి ఆరు నెలల ముందు నియోజకవర్గానికి వచ్చి షుగర్ ఫ్యాక్టరీ వరకు వాకింగ్ చేసి చెరుకు రైతులను మభ్యపెడుతున్న నర్సింగరావు

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 22 :మల్లాపూర్ మండల కేంద్రంలో నంది విగ్రహం నుండి భారత మాత వరకు ర్యాలీగా వచ్చి భారత మాత కూడలి వద్ద చేన్నమనేని శ్రీనివాసరావు అమ్మ మాట్లాడుతూ నేనొక బీడీ కార్మికురాలిని బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొత్త పెన్షన్స్ కోసం నేను కొట్లడుతా , రైతులకు, ప్రజలకు సేవా చేస్తా అనగానే నేను నెలలో 5 రోజులు ఇంటి కొరకు మిగిలిన 25 రోజులు ప్రజల కోసం పని చేయు అని చెప్పను ఇప్పుడు శ్రీనివాసరావు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి మీ మీకు సేవ చేయాలని అనుకుంటున్నాడు.నా కొడుకును ఆశీర్వదించండి అని అన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక బోర్డ్ ఏర్పాటు చేయాలి. ఎందుకు అంటే నేను అక్కడికి వెళ్ళి వారి బాధలు చూసి ఏడ్చాను. తెలంగాణ రాక ముందు మన మొగిలిపేట గ్రామానికి చెందిన ఒకే కుటుంబం నుండి ఇద్దరు అన్నతమ్ములు చనిపోతే కేసీఆర్ ఇక్కడికి వచ్చి మన రాష్ట్రం వచ్చిన తర్వత గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేసి గల్ఫ్ లో చనిపోయిన వారికి 5 లక్షలు ఇస్తా అన్నాడు. దాన్ని గాలికి వదిలేశారు. మన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మన రాష్ట్ర నియోజకవర్గాలలో అతి తక్కువ ఇండ్లు మంజూరు అయిన నియోజకవర్గం కోరుట్ల. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాలలో జడ్పీ చైర్మన్ , ఎమ్మెల్సీలు, మంత్రులు ఉంటే మన నియోజకవర్గంలో మాత్రం తన కొడుకు భవిష్యత్తుకు ఎక్కడ అడ్డం వస్తారో అని ముందుగానే సొంత పార్టీ కార్యకర్తలను ఎదగనివ్వకుండా జాగ్రత్త పడ్డారు ఇప్పుడు తన కొడుకుకి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించుకుని తన కొడుక్కి పనిచేసేలా వాడుకుంటున్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేయడం కోసం చెరుకు రైతుల బాధలను తీర్చడం కోసం అలాగే గల్ఫ్ నుండి కుళ్ళిన మృతదేహాలు తెచ్చుకునే పరిస్థితి రాకుండా గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేసి, గల్ఫ్ లో ఉన్న మన వారిని సురక్షితంగా ఇంటికి రప్పించి , ఇక్కడే షుగర్ ఫ్యాక్టరీ నందు ఇంకా వేరే ఉద్యోగాల నందు ఉద్యోగాలను కల్పిస్తాను. వాల్గొండ రామలింగేశ్వర ఆలయం అభివృద్ధి, గోదావరి పరివార ప్రాంతంలో లక్ష కొబ్బరి చెట్లను రైతుల ద్వారా పెంచుతాం. అలాగే వడ్లను 8 కిలోల తరుగు తప్ప అంటూ కట్ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటుకు 50,000 ఇచ్చిన తక్కువే. మల్లాపూర్ మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ డివైడర్ రోడ్ ఏది. సోమన్న గుట్ట ఘాట్ రోడ్ ఎటుపాయే అన్నారు. బీజేపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి ఎంపీ గా గెలిచి ఎం అభివృద్ధి చేశారు. ఎలక్షన్ కి ముందు మోదీని రప్పించి , పసుపు బోర్డు మాట చెప్పించి, అడ్రస్ లేని గెజిట్ రిలీజ్ చేసి, మద్దతు ధర మరచి. ఇప్పుడు నిజామాబాద్, ఆర్మూర్ దాటి కోరుట్ల కు వచ్చి అమ్మమ్మ ఊరు అంటున్న అరవింద్. పార్ట్ టైం ప్రచారం చేస్తూ మళ్లీ చెరుకు ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తా, అభివృద్ధి చేస్తా అంటే ఎవరు నమ్మరు . కాంగ్రెస్ అభ్యర్థి మా నాన్న మంత్రిగా సేవలు చేశారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి చేస్తా అంటూ ఎన్నికలకు 6 నెలల ముందు నియోజకవర్గానికి వస్తు చెరుకు ఫ్యాక్టరీ వరకు వాకింగ్ చేసి చెరుకు రైతులను మభ్యపెడుతూ వచ్చిన నర్సింగరావును ఎవరు పట్టించుకోరు అన్నారు. నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాము. వేసవికాలంలో ప్రతి గ్రామాన చలివేంద్రాలు అలాగే అన్నదానాలు చేశాను. నిస్వార్థ భావనతో రాజకీయంలోకి వచ్చిన నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి. ధర్మంగా ఓటు వేసి న్యాయాన్ని గెలిపించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్ర , సతీష్ , ఏవిఆర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పూర్ లో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి

## మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి–అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారం నిమిత్తం గురువారం మహేశ్వరం నియోజక వర్గంలో నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్రకు విచ్చేస్తున్న సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలి రావాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజక వర్గానికి ఇప్పటికే వైద్య కళాశాల, గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, 13 బస్తీ దవాఖానాలు, 8 అర్బన్ హెల్త్ సెంటర్లు, 10 గురుకుల విద్యాలయాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లకు 833 కోట్ల ప్రత్యేక నిధి, 40 కోట్లతో చెరువుల సుందరీ కరణ, 750 కోట్లతో రోడ్ల విస్తరణ, ఆధునీకరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 160 కోట్లు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఈ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. కారు గుర్తుకే తమ ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మరింత అద్భుతమైన ప్రగతి సాధించుకోవచ్చని మంత్రి అన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు సుల్తాన్ పూర్ లో జరిగే బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని, నియోజకవర్గ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రాయికల్ లో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 22తేదీ 21-11-23 రోజున రాత్రి 7:30 గంటలకు రాయికల్ పట్టణానికి చెందిన ఇంద్రాల గంగారాం వ. రాజం 38 సం.లు ఎస్ సి మాల అను వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని చనిపోయాడు. మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు సంతానం కలదు. మృతుని భార్య ఇంద్రాల జల ఫిర్యాదు మేరకు 22- 11- 23 నాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.

# పోలింగ్ కేంద్రం లో ఎన్ని రకాల ఓట్లు ఉంటాయో తెలుసుకుందాం




మిర్యాలగూడ ,నవంబర్ :-22 (వార్త మిర్రర్ )టెండర్ ఓటు ఎవరైనా వ్యక్తి ఓటు వేయడానికి వచ్చినప్పుడు అతడి ఓటు ఇంతకుముందే మరొకరు వేసినట్లయితే ప్రిసైడింగ్ అధికారి అతడికి బ్యాలెట్ పేపర్ ఇచ్చి ఓటు వేయిస్తారు. ఓటు వేయించే ముందు అతని నుండి స్వీయ ధృవీకరణ తీసుకోవాలి.దీన్ని టెండర్ ఓటుగా పిలుస్తారు. ఈ ఓటరు యొక్క వివరాలు ఫారం-17బీలో నమోదు చేయాలి.లి ప్రాక్సీ ఓటులి లిఎవరైనా సర్వీసు ఓటర్లు తమకు సంబంధించిన వ్యక్తుల ద్వారా ఓటు వేయడానికి ఎన్నికల అధికారుల ద్వారా ముందస్తు అనుమతి తీసుకుంటే వారి పేర్లు క్లాసిఫైడ్ సర్వీస్ ఓటరు లిస్ట్‌లో ఉంటుంది. అలాంటి వ్యక్తి ఓటు వేయడానికి వస్తే జాబితాలో చూసుకుని సాధారణ ఓటరు మాదిరి అతడికి ఓటు హక్కు కల్పిస్తారు. దీనిని ప్రాక్సీ ఓటు (ప్రతినిధిఓటు) అంటారు. ఇతనికి ఎడమ చేతి మధ్య వేలికి సిరా గుర్తు పెట్టాలి.చాలెంజ్ ఓటు లిఓటరు ఎవరైనా ఓటు వేయడానికి వచ్చినప్పుడు పోలింగ్ ఏజెంట్లు ఆ ఓటరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తే సంబంధిత ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలి.పిర్యాదు చేసిన వ్యక్తి నుంచి రూ.2 రుసుం తీసుకుని రసీదు ఇస్తారు. వచ్చిన ఓటరు నిజమైనవారా, కాదా అని విచారిస్తారు. నిజమైన వారని తేలితే అతడికి ఓటు హక్కు కల్పించి రూ.2 రుసుంను జప్తు చేస్తారు. అతను నిజమైన ఓటరు కాదని తేలితే ఓటరు నుంచి రూ.2 తీసుకుని ఏజెంట్‌కు అందించి ఓటు వేసేందుకు అనర్హుడిగా ప్రకటిస్తారు.ఈడీసీ ఓటు? లిఎన్నికల సిబ్బంది ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఈడీసీ) కలిగి ఉంటే అతడి వివరాలు మార్క్‌డ్ కాపీలో చివర నమోదు చేస్తారు. సాధారణ ఓటరు మాదిరి ఓటింగ్ సౌకర్యం కల్పిస్తారు.టెస్ట్ ఓటు లిఓటరు ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి ఓటు వేసిన తర్వాత వీవీప్యాట్ నుంచి వచ్చే ప్రింటెడ్ స్లిప్‌లో తాను ఓటు వేసిన వ్యక్తికి పడలేదని తెలిపితే,అతని నుండి రాత పూర్వకంగా ఫిర్యాదు తీసుకుంటారు. అతనికి మరోసారి ఓటు వేసే అవకాశం ఇస్తారు. ఓటు వేసేందుకు వెళ్లేటప్పుడు %ూూ%, అతనితోపాటు పోలింగ్ ఏజెంట్‌ను తీసుకెళ్లి వారి సమక్షంలో ఓటు వేయిస్తారు. వేసిన ఓటుకు వచ్చిన స్లిపు తేడా ఉంటే %ూజుజుూ= ూఖీఖీ×జజు=% ద్వారా ఆర్‌వోకు సమాచారం అందించాలి . వేసిన ఓటుకు వీవీప్యాట్‌లో వచ్చిన స్లిప్‌కు తేడా లేకుంటే ఆ సమాచారాన్ని 17 సీలో నమోదు చేయడంతోపాటు ఏ అభ్యర్థికి ఓటు వేశారో అనే విషయాన్ని స్పష్టంగా రాస్తారు.నాట్ టు ఓటు ఒక వ్యక్తి పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి బ్యాలెట్ ఇచ్చిన తర్వాత ఓటు వేయనని అంటే అతని కోరిక మేరకు పీవో అతడిని బయటకు పంపిస్తారు.17 %ూ% రిజిస్టర్లో లినాట్-టు-ఓటు అని రాసి ఆ ఓటును వేరే ఓటరుకు ఇస్తారు. నాట్ అలౌడ్ టు వోట్ఎవరైనా ఓటరు వచ్చి ఓటింగ్ యొక్క రహస్యతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినప్పుడు పిఓ అతనిని ఓటు వేయకుండా బయటకు పంపించే అధికారం రూల్ 49 %వీ% ప్రకారం ఉంటుంది. దీనిని నాటు టు ఓటు అంటారు. 17%ూ% రిజిస్టర్లో రిమార్కు కాలంలో రిఫ్యూజ్డ్ ఓట్ అని రాయాలి.



# ఎమ్మెల్యే భాస్కర్ రావు సమక్షంలో వంద మంది బిఆర్ఎస్ లో చేరిక

మిర్యాలగూడ, నవంబర్ 22:-( వార్త మిర్రర్–మిర్యాలగూడ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. మండలంలోని తుంగ పహాడ్ గ్రామానికి చెందిన లింగయ్య యాదవ్ మరో 100 మంది బీఆర్ఎస్ లో చేరారు పార్టీలో చేరిన వారికి గులాబీ కండవాలు కప్పి స్వాగతించారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ గ్రామ స్థాయి నుంచి ఆదరణ పెరిగిందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీలో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, నాయకులు సజ్జల శ్రీనివాసరెడ్డి మాజీ సర్పంచ్ బత్తుల లక్ష్మయ్య, తుమ్మల ఫణికుమార్ పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ, నవంబర్ 22:- (వార్త మిర్రర్ మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం సెక్టోరియల్ ఆఫీసర్, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తనిఖీ చేశారు. మిర్యాలగూడ మండలం గూడూరు, రుద్రారం, లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించి తాగునీటి, విద్యుత్, ఫ్యాన్లు, బల్బులు, మరుగు దొడ్ల సౌకర్యం కల్పించాలని లేకుంటే ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని ఆమె గ్రామ స్థాయి సిబ్బందికి గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఆమె వెంట పంచాయతి కార్యదర్శి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అరుణ్ కుమార్ హర్షం వ్యక్తం చేసిన గ్రేటర్ హైదరాబాద్ జన సమితి ప్రధాన కార్యదర్శి బల్లెంల జీవన్



నాంపల్లి నవంబర్ 22( వార్త మిర్రర్ న్యూస్)తెలంగాణ జన సమితి పార్టీ విద్యార్థి విభాగం (విద్యార్థి జన సమితి) రాష్ట్ర అధ్యక్షుడిగా హైదరాబాదులోని అంబర్ పేట్ ప్రాంతానికి చెందిన మాసంపల్లి అరుణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఈరోజు నాంపల్లిలోని టీజేఏస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టీజేఏస్ అధినేత ప్రొ. కోదండరాం నియామక పత్రాన్ని అరుణ్ కుమార్ కి అందించారు. మాసంపల్లి అరుణ్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా క్రియాశీల పాత్ర పోషించారు. గత 13 సంవత్సరాలుగా విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశారు. అనేక కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించారు. 2018 లో టీజేఏస్ పార్టీ ఆవిర్భావం నుండి విద్యార్థి విభాగంలో గ్రేటర్ హైదరాబాదు జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అనేక హోదాలలో పనిచేశారు. రాష్ట్రంలో విద్యార్థి జన సమితి బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. గత పదేళ్ల బీఆర్ఏస్ పాలనలోని విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాల మీద నిరంతరం పోరాడారు. అనేక నిరుద్యోగ యాత్రలలో ముందుండి నడిచారు.ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ విద్యార్థి జన సమితి ప్రధాన కార్యదర్శి బల్లెంల జీవన్ మాట్లాడుతూ ఉద్యమకారునికి కష్టపడి పనిచేసే వ్యక్తికి గుర్తింపునిచ్చి రాష్ట్ర విద్యార్థి జన సమితి అధ్యక్షులుగా మాసంపల్లి అరుణ్ కుమార్ ను నియమించిన జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కి కృతజ్ఞతలు తెలిపారు...



# ప్రాణం పోయినా పార్టీ మార శంకర్‌పల్లి ని అభివృద్ధి చేస్తా: పామెన భీమ్ భరత్

శంకర్‌పల్లి మున్సిపాల్టీ: నవంబర్ 22: ( వార్త మిర్రర్ న్యూస్): ప్రాణం పోయినా పార్టీ మారను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపాల్టీ సీనియర్ నాయకురాలు, 13 వ వార్డు కౌన్సిలర్ నూర్జహా బేగం తౌఫిక్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ మండలంలో మరియు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇండ్లే ఉన్నాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇండ్లు ఒక్కటీ కూడా స్థానికులకు ఇవ్వలేదన్నారు. మండలంలో, మున్సిపాలిటీలో సమస్యలు చాలా ఉన్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డకా అన్ని పరిష్కరించుకుందామన్నారు. తను అందరికీ అందుబాటులో ఉంటానని, సమస్య ఉందని చెప్తే తనే ప్రజల వద్దకు వస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల రామచందర్, ఆర్కే గౌస్, మోహిన్, శ్రీశైలం యాదవ్, సంజీవ, గౌస్, ఉస్మాన్, రామకృష్ణారెడ్డి, ఆరిఫ్, ప్రవీణ్, ఇద్రిస్, సుధాకర్ రెడ్డి, సర్ధాజ్, మైనార్టీ నాయకులు, కాలనీ మహిళలు ఉన్నారు.



# పద్మారావు గౌడ్ గెలుపు కోసం తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ విస్తృత ప్రచారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22.. బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం మెట్టుగుడ డివిజన్ విజయపురి కాలనీ లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం, బీఆర్ఎస్ పార్టీ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేశ్ గౌడ్ పెద్దన్న నాయకులు, కార్యకర్తల తో కలిసి పజ్జన్న ను గెలిపించాలని కోరుతూ నిర్వహించారు. అభ్యర్థి గెలుపు కోసం ప్రతీ అపార్టు మెంట్ల లో ఓటు అవగాహన కల్పిస్తూ ఓటరు స్లిప్‌లను పంచుతూ కారు గుర్తు కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి చేపట్టిన పథకాలను,ఎన్నికల్లో మ్యానిపెస్టోను వివరిస్తూ ప్రచారంచేయడం జరిగిందనిరాజేశ్ గౌడ్ తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థి విభాగము స్టేట్ జనరల్ సెక్రటరీ క్రాంతి కిరణ్ , సతీష్ రెడ్డి , సాయి, శ్రీదర్ గౌడ్ , రహీంపాష, దీపక్, ప్రసాద్, శివానంద్ గౌడ్ , అఫ్రోజ్ , తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో నగదు పట్టివేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 22తేదీ 22-11-2023 రోజున సాయంత్రం ఒడ్డెలింగాపూర్ చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల నిబంధనలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి తన వద్ద ఎటువంటి రసీదులు లేకుండా రూ. 100000 కలిగి ఉండగా అట్టి డబ్బులు జప్తు చేసి గ్రీవెన్స్ సెల్,జగిత్యాల కి తగు చర్య నిమిత్తం అప్పగించనైనది రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.




# ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే బిఅర్ఎస్ పార్టీ లక్ష్యం

## సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి- మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్లో ఎన్నికల ప్రచారం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రోడ్ షో నిర్వహించారు సరూర్ నగర్ హూడా కాంప్లెక్స్ లో ప్రారంభమైన రోడ్ షో,మున్సిపల్ ఆఫీస్,చౌడి ,ఇంద్రాహిల్స్ ,భగత్ సింగ్ నగర్ ,మరియు భగత్ సింగ్ నగర్ ఫేస్ 2 లలో ,ప్రచారం నిర్వహించారు.అడగడుగున ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు .పెద్ద ఎత్తున హాజరైన ప్రజలనుద్దేశించి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. .ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృ త్వంలో హైదరాబాద్ విశ్వనగరంగా మారుతుందన్నారు. మహేశ్వరం నియోజ కవర్గానికి సంభవించింది 5 వేల డబుల్ బెడ్ రూమ్ లు సరూర్ నగర్,ఆర్ కె పురం డివిజన్లకు సంభందించి మంజూరు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో కర్ఫ్యూ లేదని,తెలంగాణలో కరువులేదన్నారు.ఇప్పటికే ఈ ప్రాంతం మీదుగా ఉన్న మెట్రో మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే నగరానికి నలువైపులా విస్తరించనున్నట్లు తెలిపారు.పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే బిఅర్ఎస్ పార్టీ లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా సరూర్ నగర్ డివిజన్లలో జరిగిన ఎన్నికల సభల్లో సబితా ఇంద్రారెడ్డి ప్రసంగించారు. పెరుగుతున్న జనాభా అవసరాలకనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రహదారుల నిర్వహణ, పచ్చదనం, నర్సరీల ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, పబ్లిక్ టాయిలెట్ల కోసం అవసరమైన స్థలాల గుర్తింపు వంటి చర్యలను చేపట్టిందని తెలిపారు.ఎల్ బి నగర్ ప్రాంతంలో వచ్చిన ఫ్లై ఓవర్ లు,అండర్ పాస్ లు సరూర్ నగర్, ఆర్ కె పురం ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుండి విముక్తి కల్పించయన్నార స్థానికంగా అధునాతనమైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించబోతున్నామని తెలిపారు. గతంలో మంచినీటి సరఫరాలో ఎన్నో ఇబ్బందులు ఉండేవని, నేడు పుష్కలంగా మంచినీటి సరఫరాను చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం బస్తి దవాఖనాలను ప్రారంభించామని, వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.సరూర్ నగర్ డివిజన్ పరిధిలో ఎన్నో సమస్యలు పరిష్కరించామని, ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించాల్సి ఉందని మంత్రి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అంటూ ప్రజలను మోసగించేందుకు ప్రయత్నం చేస్తుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎన్నికలు సమీపించగానే ప్రజల ముందుకు వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బి అర్ ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెల్ల కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. గ్యాస్ సిలిండర్ ను 400 రూపాయలకే అందిస్తామని పేర్కొన్నారు. పేద మహిళలకు ప్రతి నెలా 3 వేల రూపాయలను అందిస్తామని, ప్రతీ కుటుంభానికి 5 లక్షల కే సి ఆర్ బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో బోయిని మహేందర్ యాదవ్ ,పారుపల్లి అనితా దయాకర్ రెడ్డి బేరా బాలకిషన్ లోకసాని కొండల్ రెడ్డి దర్పలి అశోక్ ఇంటూరి అంకిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురవుతున్న కస్టోడియన్ ల్యాండ్

## యదేచ్చగా రెండవ రోజు ఆగని పనులు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్22:కాప్రా రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్141,151,153 లలో సుమారు 20 ఎకరాల స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమణకు యత్నిస్తున్నారు.గత రెండు రోజులుగా రాత్రింబవళ్లు జెసిబి లతో పనులు చేస్తూ స్థలాన్ని చదును చేస్తూ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేస్తున్నారు.సుమారు 70 ఎకరాల కస్టోడియం స్థలం కోర్టు పరిధిలో ఉంది.కబ్జాకు గురవుతున్న కస్టోడియం స్థలం విలువ సుమారు 200 కోట్లు రూపాయల విలువ ఉంటుందని,అసెంబ్లీ ఎన్నికలవేళ రెవెన్యూ అధికార యంత్రాంగం తలమునకలై ఉండడంతో కబ్జాదారులు ఇది అదునుగా భావిస్తూ రేయింబవళ్లు పనులు చేస్తున్నారు. కాప్రాలోని సర్వేనెంబర్141 లో 14 ఎకరాల 20 గుంటల కస్టోడియం స్థలాన్ని రాజు ఇతరులు అక్టోబర్ 16న చదును చేస్తుండగా కాప్రా తాసిల్దార్ ఎండి మతిన్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా గత రెండు రోజులుగా సర్వే నెంబర్లు141,151,153 లలో గల సుమారు మరో 20 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు గత రెండు రోజులుగా పనులు చేస్తున్నారు.కబ్జాకు గురవుతున్న కస్టోడియన్ ల్యాండ్ ను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



# రాయికల్ లో ఎన్నికల దృష్ట్యా ఫ్లాగ్ మార్చ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 22రానున్న అసెంబ్లీ ఎన్నికల ప్రశాంత నిర్వహణకై జగిత్యాల మరియు బీ ఎస్ ఎఫ్ పోలీస్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద నుండి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న సిబ్బందిఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, బీ ఎస్ ఎఫ్ అసిస్టెంట్ కమాడెంట్స్ దీపాంకర్, సురేష్, జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీ ఖాన్, ఆర్ ఐ వేణు, రాయికల్ ఎస్సై అజయ్, రూరల్, సారంగాపూర్, బీర్పుర్ ఎస్సై లు, ఆర్ ఎస్సైలు, బీ ఎస్ ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విస్తృతంగా ప్రచారం చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు

మునుగోడు,వార్త మిర్రర్:అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలములోనీ ఎలగలగూడెం గ్రామములో బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోరుతూ బిఆర్ఎస్ జిల్లా నాయకులు గ్రామ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు సురిగి రవి అధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమములో సూరిగీ వెంకన్న, సూరిగి లింగస్వామి , డొంకల శేకర్,తిర్పారి నాగరాజు, కొమ్ము లింగస్వామి,దాం నాగరాజు,దామ్ అంజయ్య, దాము మహేష్,ఈదులకంటి శంకర్, ఈదులకంటి సైదులు,సురిగి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామిఆధ్వర్యంలో ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అత్యదిక మెజార్టీ తో గెలిపించాలని చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల. లింగస్వామిఆధ్వర్యంలో జాతీయ రహదారి వెంబడి ప్రచారం నిర్వహించడం జరిగింది చిరుమర్తి లింగయ్య చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఉపాల్పలి నగేష్ ,జిట్ట కృష్ణ, కొల్ల స్వామి, సుంచు రవి,కూరేళ్ల సురేష్, బూడిద ప్రవీణ్, పాల పరమేష్, సాయి ,నవీన్, వంశీ, దశరథ, నవీన్ రాజు, నవీన్, ప్రవీణ్, పాల్గొన్నారు





# గులాబీమయమైనా చౌటుప్పల పట్టణం

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి గెలుపును కాంక్షిస్తూ భారీ రోడ్ షోలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## భారీ సంఖ్యలో ఉవ్వెత్తున వచ్చిన జనం

## మునుగోడు నియోజకవర్గ ప్రజలన ఉద్దేశిస్తూ దాన్యవాదాలు తెలిపిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 22తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపిన వాడిని, అనంతరం ఉద్యమ నాయకుడి ఆశీస్సులతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014లో నన్ను ఆదరించి మీ మీద నమ్మకంతో టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో అప్పుడు గెలిపిస్తే 2014 నుండి 18 వరకు మునుగోడు నియోజకవర్గాన్ని అత్యంత అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని తెలియజేశారు...ఫ్లోరైడ్ ను తరిమికొట్టానని, ప్రతి ఊర్లో సిసి రోడ్లు నిర్మించానని, గ్రామ పారిశుధ్యం వెల్లువిరిసెల అనేక చర్యలు తీసుకున్నారని చౌటుప్పల్ మున్సిపాలిటీకి అత్యంత నిధులు తీసుకువచ్చానని తెలియజేశారు.దండు మల్కాపురంలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కు తీసుకువచ్చామని గుర్తు చేశారు .ఆ తర్వాత 2018 ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ డబ్బు మదంతోని అరాచకాలకు పాల్పడి ప్రజలను మోసం చేసి చిన్న పొరపాటు వల్ల గెలిస్తే నాలుగు సంవత్సరాలు కనీసం నియోజకవర్గం వైపు చూడలేదని ప్రజలకు ఏనాడు అందుబాటులో లేనని అసలు ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనే విధంగా మునుగోడు పరిస్థితి తేలిపోయిందని అన్నారు.రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గాన్ని ఏనాడు పట్టించుకోలేదని ఎమ్మెల్యేగా ఉండి కూడా నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేయలేదని మల్ల 18 వేల కోట్ల కాంట్రాక్టు కు బీజేపీ కి అమ్ముడుపోయి ఉప ఎన్నిక తీసుకువస్తే ప్రజలు కర్రలు కాల్చి వాత పెట్టారని ఉప ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే 600 కోట్ల రూపాయలు మునుగోడు నియోజకవర్గానికి తీసుకువచ్చి చౌటుప్పల్లో వంద పడకల ఆసుపత్రి, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, విద్యుత్ లైట్స్ పల్లె ప్రకృతి వనాలు ప్రతి ఊరికి బీటీ రోడ్లు అనేక రకాలుగా ఏర్పాటు చేశామని తెలియజేశారు.అనంతరం మర్రిగూడలో 30 పరకాల ఆసుపత్రి ఏర్పాటు చేసుకుందామని వివరించారు.ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ప్రతి ఒక్కటి నెరవేర్చమని మునుగోడును ప్రగతిని జిల్లాలోనే అత్యుత్తమ స్థాయిలో ముందుకు గౌరవ కేటీఆర్ ఆశీస్సులతో తీసుకెళు న్నమని తెలిపారు.కేటీఆర్ గారు మునుగోడు నియోజకవర్గం వర్గాన్ని సొంత నియోజకవర్గంగా భావించి దత్తత తీసుకొని అనేక రకాల నిధులు వరద పారించారని ఈ సందర్భంగా కొనియాడారు.చౌటుప్పల్ మున్సిపాలిటీకి 45 కోట్లు హెచ్ఎండిఏ ద్వారా 100 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని ప్రతి మండలంలో సుమారు 25 నుంచి 30 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టమని తెలియజేశారు.మొత్తంగా సంక్షేమ పథకాలు ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, దళిత బంధు, రైతు బీమా, రైతుబంధు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను అందరికీ అర్హులకు అదే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.ప్రజల గురించి ఆలోచిస్తున్నా తనని మరొకసారి అవకాశం ఇవ్వాలని .కేవలం డబ్బుల కోసం రాజకీయాలు చేసి డబ్బులతోనే జనాలను కొనొచ్చు అని భావిస్తున్న కోమటిరెడ్డి బ్రదర్ తగిన బుద్ధి చెప్పాలని మునుగోడు నియోజకవర్గంలో వాళ్ళ ఆటలకు బుద్ది చెప్పాలని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రాంతంలో పుట్టిన వాడిని ఈ ప్రాంతంలో పెరిగిన వాడిని ఈ ప్రాంత సమస్యల పట్ల సమగ్ర అవగాహన కలిగిన వాడిని ప్రతి ఊర్లో ఒక కుటుంబ సభ్యుడి లాగా తాను కలిసిమెలిసి తిరుగుతున్నానని కలియ తిరుగుతున్నానని అభివృద్ధిలో ముందుకు నడిపిస్తున్నానని తన తుది శ్వాస వరకు నియోజకవర్గ అభివృద్ధి కోసమే పని చేస్తానని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు తూర్పునూరు నరసింహ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, పాల్గొన్నారు..



# బీఆర్ఎస్ గెలుపు కోసం ఉస్మాన్ విస్తృత ప్రచారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22.. టిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ఉస్మాన్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపు లతోపాటు ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న జిమ్ లల్లో, అపార్ట్మెంట్లలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను పంచుతూ బీఎల్ఆర్ ఆర్ గెలుపు కోసం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి సంక్షే సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజాసేవలో ఉండి వారి కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తున్న బిఎల్ఆర్ ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిక్షణా కేంద్రాల్లోనే ఓటును వినియోగించుకున్న ఎన్నికల సిబ్బంది



మిర్యాలగూడ ,నవంబర్ :- 22 (వార్త మిర్రర్ ప్రతినిధి ) ఎన్నిక విధులలో పాల్గొనే ఉద్యోగ ,ఉపాధ్యాయ ,పోలీస్ సిబ్బంది, ఎన్నికల అధికారులు ఈసారి జరిగే ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ ను శిక్షణా కేంద్రంలో ఓట్లు ఉపయోగించేలా ఎన్నికల సంఘం వెలుసుబాటు కల్పించింది. గతంలో పోస్టల్ బ్యాలెట్లు జారీచేసిన నాటినుండి ఓట్ల లెక్కింపు మొదలయ్యే రోజు వరకు ఉద్యోగ వర్గాల వారు ఓటు హక్కును వినియోగించుకునే వారు, కొంతమంది ఓటర్లు వత్తిళ్ల కు, ప్రలోభాలకు గురయ్యేవారని పలు ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం లో మార్పు చేసి ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగ వర్గాలకు రెండవ విడత శిక్షణ కేంద్రంలో ఓటును వేసేలా ఏర్పాట్లు చేశారు. నల్లగొండ జిల్లాలో రెండో విడత శిక్షణ ఈనెల 21, 22 తేదీలలో పిఓలు ఏపీవో లకు, ఈనెల 25న ఓపిఓలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.21 22 తేదీలలో శిక్షణ తరగతులకు హాజరైన పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇతర జిల్లాలో ఉద్యోగాలు చేసేవారికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వలేదు. వారికి వారి జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ లను ఇస్తారని ఎన్నికల అధికారులు తెలియజేశారు.



# బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరుకలు

మంగపేట, నవంబర్,22, వార్త మిర్రర్ఈరోజు మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ , మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులు సుమారు 100మంది, మరియు బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన నేలపట్ల సత్యం ,బీఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకీ ఆహ్వానించిన బీఆర్ఎస్ పార్టీ లిములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారు మాట్లాడుతూ, బీజేపీ కాంగ్రెస్ పార్టీ నమ్మి ప్రజలు మోసపోవద్దు,60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల తెలంగాణ ప్రజలు ఎన్నో కష్టాలు పడిందన్నారు, మతం పేరుతో బిజెపి రాజకీయం చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు,అందరి సంక్షేమమే కేసీఆర్ లక్ష్మన్నారు ఆయన పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు, కాంగ్రెస్ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేస్తలేరు ప్రశ్నించవలసిన అవసరం ఉందని అన్నారు రాష్ట్రం మరింత అభివృద్ధి కావాలంటే మళ్ళి కేసీఆర్ సీఎం కావాలన్నారు ఈ కార్యక్రమంలో మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య,డైరెక్టర్ నర్రా శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు, వాలీబాబా,చిట్టీమల్ల సమ్మయ్య , తాటి కృష్ణ, కూర్బన్ అలీ , దాబా ప్రసాద్, నర్రా కిషోర్, వాస్రం, తిరుపతి,మూగల రమేష్,ఏకాంతం, యూత్ నాయకులు ప్రశాంత్, సోషల్ మీడియా గ్రామ ఇంచార్జి మూగల రాము చిట్యాల నరేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి జాడి కృష్ణ , మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, ,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాలుగోన్నారు,



# గులాబీ జెండా... అన్ని వర్గాలకు అండ

## తెల్ల రేషన్ కార్డుదారులకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా... సీఎం కేసీఆర్ తోనే రైతులకు మంచి రోజులు

## రూ.400లకే గ్యాస్ సిలిండర్ ... బిఆర్ఎస్ ను గెలిపించి అభివృద్ధికి సహకరించాలి... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

మణుగూరు, , నవంబర్,22, వార్త మిర్రర్ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కళ్యాణపురం,మిట్టగూడెం, పిచుకల తండా, పాయం మంగయ్య గారి గుంపు, పాములపల్లి, బట్టీల గుంపు, బట్ట మల్లయ్య గుంపు, అను శక్తి నగర్, సుందరయ్య గుంపు, పాములపల్లి ఎస్టి కాలనీ, అమ్మగారిపల్లి, అను శక్తి నగర్, కుమ్మరిగూడెం, జగ్గారం, జగ్గారం ఎస్సీ కాలనీ, మంచి కంటి నగర్ , అమేర్ధ, సంద్రల బోడు , చింతిర్యాల గూడెం,చింతిర్యాల కాలనీ,చింతిర్యాల, కట్టంవారిగూడెం, గ్రామాలలో పాల్గొన్నారు, తొలిత స్థానిక ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పూల వర్షంతో వారికి ఘన స్వాగతం పలికారు పలు ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పినపాక నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందాయని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని అభివృద్ధి సంక్షేమని కొనసాగించేందుకు కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు, బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు రూ.5016కు, దివ్యాంగులకు పెన్షన్ 6 వేలకు పెంచుతామన్నారు,మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు అర్హులైన పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు, ఈనెల 30వ తేదీన జరిగే పోలింగ్ లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు, సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతికి దళిత బంధు పథకాన్ని తెచ్చి పది లక్షల రూపాయలు అందజేస్తున్నారని చెప్పారు ఎన్నికలు పూర్తికాగానే హుజురాబాద్ తరహాలో పినపాక నియోజకవర్గం లోని ప్రతి కుటుంబానికి దళిత అందజేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని కచ్చితంగా ఇస్తామని ఆయన చెప్పారు...



# సొంత గూటికి చేరుకున్న మీర్పేట్ కార్పొరేటర్ మాదారి సురేఖ రమేష్

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి-అనివార్య కారణాల వల్ల పార్టీ మారిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39 వ డివిజన్ కార్పొరేటర్ మాదారి సురేఖ రమేష్ యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా సురేఖ రమేష్ మాట్లాడుతూ, ఎంతో అభివృద్ధి చేసిన సబితమ్మను వదిలి వెళ్ళటం బాధనిపించి మనసు ఒప్పుకోక తిరిగి సొంత గూటికి చేరటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి కార్పొరేటర్ .సిద్ధాల లార్డ్స్ బీరప్ప ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి పార్టీ అధ్యక్షులు.. అర్కల కామేష్ రెడ్డి సీనియర్ నాయకులు .కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు



## బిఆర్ఎస్ లో భారీగా చేరికలు

# కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 22రాయికల్ మండల%శీ% అయోధ్య గ్రామానికి చెందిన ముదిరాజు, యాదవ, శాలివాహన కుల సంఘ సభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాలకు అమలు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఆలూరు గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామ యువకులు బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో అయోధ్య, ఆలూర్ గ్రామ ప్రజాప్రతినిధులు ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ గెలుపు పే లక్ష్యంగా ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ నాయకులు ప్రచారంలోకాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకై ఓట్లు అడుగుతున్న పోకల దేవదాస్ మరియు సీనియర్ నాయకులు శెపూరి యాదయ్య దేశపాక రాజేష్ ,కుక్కల మోహన్ రుద్రారం లింగస్వామి ,జిట్టా భిక్షం, పిల్లి నాగేష్, జిట్టా దుర్గాప్రసాద్, గాదే శంకరయ్య, బూడిద శేఖర్ పోకల సంపత్, పాల వేణు ,పాల యాదయ్య, చిత్రగట్టి ప్రభాకర్ ,జిట్ట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు....



# బిజెపి నే గెలిపించండి అభివృద్ధికి తోడ్పడండి

## బోగ శ్రావణి కి అడుగడుగునాం నీరాజనాలు పట్టిన రాయికల్ మండల ప్రజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 22 రాయికల్ మండలం మైతపూర్ గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన డా.బోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి, మండల అధ్యక్షులు అన్నవేని వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు మంగళారపు లక్ష్మీనారాయణ, సురతాని మల్లారెడ్డి ,మైతాపూర్ ఎంపిటిసి రాజనాల మధుకర్, ఐటీ సెల్ కన్వీనర్ మోతుకూరి శ్రీనివాస్, రామోజీపేట ఎంపీటీసీ ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి విజయ, రమ్యకార్యకర్తలు, యువకులు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## మునుగోడు గడ్డ చలమల్ల అడ్డ బిజెపి పార్టీకి ఎమ్మార్పీఎస్ మద్దతు

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 22 చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఇంటింటి ప్రచారం లో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి ఎంపిటిసి ఇందిరా సంజీవ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బోయ లింగస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా అలు పెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీకి మద్దతు ప్రకటించడం జరిగింది. మునుగోడు నియోజకవర్గం లో ఉన్న మాదిగ లు బిజెపి పార్టీకి ఓటు వేసి చలమల్ల కృష్ణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయ శ్రావణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్22 బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో నేనున్నానంటూ ఆర్థిక భరోసా కల్పిస్తూ చేయూత అందించే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి తనయుడు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు బుధవారం క్యాంపు కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి లయన్ కె వి రమేష్ రాజు, జర్కోని రాజు, మహిళా తల్లులు హాజరై శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి దంపతులు ఇద్దరికీ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## ఉచిత విద్య, వైద్యం బిఎస్పి తోనే సాధ్యం

### బీఎస్పీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు ఒక్క బీఎస్పీ పార్టీతోనే సాధ్యమవుతుందని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ అభ్యర్థి గోరెగే మల్లేష్ కు ఓటు వేయాలని తుర్కయంజాల్ గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుంచి బహుజనులను గుర్తించిన పార్టీ ఏది కూడా లేదని అన్నారు. బహుజనులకు కావాల్సింది ఉచిత పథకాలు కావని, రాజ్యాధికారం వస్తే మన జీవితాలు మారుతాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం, ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా బి ఎస్ పి పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు కుమార్, పట్నం రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ లో తమ భర్తల విజయంలో మేము సైతం అంటూ వారి సతీమణులు

మిర్యాలగూడ, నవంబర్ :- 22 (వార్త మిర్రర్ )మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచార సరళి జోరందుకోవటంతో తమ భర్తల విజయంలో మేము సైతం అంటూ ఇరు పార్టీ అభ్యర్థుల సతీమణులు బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు సతీమణి జయ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిలు ఎన్నికల సమయం దగ్గర పడటంతో తమ భర్తలకు అండగా మేము ఉన్నామని, మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రతి ఇంటి కి చేరుకొని, వారి సమస్యలను తెలుసుకుంటూ వారిలో మమేక్యమై, ఆప్యాయతగా పలకరిస్తూ ఈనెల 30, న జరిగే ఎన్నికలలో ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని తీవ్రతరం చేస్తున్నారు. తమ భర్తల విజయం కోసం తీవ్రమైన కృషి చేస్తున్నారు. ప్రతి విజయం ఈ వెనుక మహిళలుగా మేమున్నామంటూ వారికి అండగా ప్రచారం కిలోమీటర్ల కొద్దీ నడుస్తూ ప్రతి ఇంటి గడప తొక్కుతూ తమను ఆశీర్వదించమని కోరుతున్నారు. చేస్తున్నారు మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు సతీమణి నల్లమోతు జయ , కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి లు తమ పార్టీ ఎన్నికల హామీలతోపాటు, తాము చేసే సామాజిక సేవా కార్యక్రమాలను మహిళలకు, ఆడబిడ్డలకు వివరిస్తూ ఓట్లు వేయవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. వీరి వెంట ఆ పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొంటున్నారు.

# బీఆర్ఎస్ లాక్కున్న భూములు పేదలకు పంచుతాం

## సబితా ఇంద్రారెడ్డిని తుక్కు తుక్కుగా ఓడిస్తాం



కెఎల్అర్ కు మద్దతు గా ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న సీఎల్పీ నేత బట్టి విక్రమార్క

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 22 : మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కి మద్దతుగా తుక్కుగూడ ఎన్నికల ప్రచారం లో పాల్గోన్న సీఎల్పి నాయకులు భట్టి విక్రమార్క ,ఈ సందర్భంగా అయన మాట్లాడుతుకాంగ్రెస్ పార్టీకి మహేశ్వరం నియోజకవర్గం ఒక బలమైన నియోజకవర్గం, ఇక్కడ కార్యకర్తలు రూపాయి రూపాయి పోగేసుకొని సబితమ్మన్ని గెలిపిస్తే, వారి రక్తాన్ని, శ్రమని వాడుకొని బీ ఆర్ ఎస్ పార్టీకి అమ్ముడుపోయింది... ఈ పది సంస్సరాలలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం... ఈ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ వేల ఎకరాలను పేదలకు పంచి పెడితే, ఇప్పుడున్న ఎం ఎల్ ఏ మరియు ప్రభుత్వం పెద్ద సంస్తలతో చేతులు కలిపి పేదల భూములను లాక్కున్నారు. మా ప్రభుత్వం రాగనే వారు లాక్కున్న భుమలన్నింటిని మల్లి పేదలకు చెందేలా చేస్తాము... అవినీతి, భూ ఆక్రమణలు విచ్చలవిడిగా పెరిగిపోయినై... కే ఎల్ ఆర్ ని గెలిపిస్తే వాటనింటికి చెక్ పెడతడు. కే ఎల్ ఆర్ నీతికి, నిజాయితికి నిలువుటద్దం, సేవకుడే నాయకుడు అనే సిద్దంతం తో అబ్దుల్ కలాం గారి భాతలో ప్రయానిచిన వ్యక్తి. అటువంటి మంచి వ్యక్తి మీకు శాసనసభ్యుడిగి ఎన్నిక అవుతే ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి పదం లో ప్రయాణిస్తది అని తెలియజేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ.. 10సంఎలుగా నియోజక వర్గానికి మంజూరైన నిధులు, ఖర్చుయిన మొత్తానికి సంబంధించిన లెక్కలను బయటకు తీస్తానని తెలియజేశారు. మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు, యువతకు ఉద్యోగాలను కల్పిస్తామని, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని - మహేశ్వరం ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. నాకు తెలిసిన రాజకీయం దోచుకోవడం కాదు. అభివృద్ధి చేయడం, సేవ చేయడం, భవిష్యత్తుపై ఆశలు కల్పించడం, వాటి కోసం ప్రణాళికలు వేసుకొనే నేను ఇక్కడ పోటీ చేస్తున్నాను.మహేశ్వరం నియోజకవర్గంలో నన్ను ఎం.ఎల్.ఎ. గా గెలిపిస్తే నాకొచ్చే సాలరీ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇచ్చేస్తాను. యువతకి ఆర్.టి.ఐ., రాజకీయాలపై, రాజ్యాంగంపై చట్టపరమైన అవగాహనను కల్పించి, గ్రామాల్లో సైనికుల్లా తీర్చిదిద్దుతాను.గ్రూప్స్, సివిల్స్ వంటి కాంపిటేటివ్ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువత కోసం ట్రైనింగ్ ఇన్స్ స్టిట్యూట్స్, డిజిటల్ లైబ్రరీస్, స్టడీ అవర్స్ ఏర్పాటు చేస్తాను.నేను ఓటుకు నోటును ఇవ్వను, మద్యం, బిరియానీలు పంచను, కానీ నాకు ఓటు వేస్తే మీ బిడ్డలకు బంగారు భవిష్యత్తు ఇస్తాను.ఏ వ్యవస్థలో అయినా కొంతమంది అవినీతికి పాల్పడవచ్చు. అలాంటి సమయంలో వ్యవస్థ ఏదైనా గవర్నమెంట్ ఉద్యోగులు, పోలీసు ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగుల మొఎగు ఎవరైనా అవినీతికి కొమ్ముకాసినట్లయతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీసిసి అధ్యక్షులు రుద్రరాజు, డిసిసి అధ్యక్షులు చల్లా నరసిం హా రెడ్డి, పారిజాత నరసింహ రెడ్డీ, జంగారెడ్డి, అమరేందర్ రెడ్డి, ముఖ్య

# అభివృద్ధికి పట్టం కట్టండి సబితమ్మని మరోసారి ఆశీర్వదించండి

### కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దు

### మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటేయండి

### ఏ రైతును పలకరించిన చిరునవ్వుతో జై తెలంగాణ నినాదం

### అందరి నోటా అదే మాట సబితమ్మ గెలుపు బాట



వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి-బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 01,22,23, డివిజన్ లకు సంబంధించిన శివ నారాయణపురం బస్టాండ్ దగ్గర,20,21,30,32, డివిజన్ లకు సంబంధించిన బడంగ్ పేట్ బస్టాండ్ దగ్గర,28,29 డివిజన్ లకు సంబంధించిన గాంధీనగర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలలో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ఈ స్వల్ప కాలంలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి గమనించి,అభివృద్ధికి పట్టం కట్టలన్నారు...ఈ ప్రాంతంలో ఊహించని అభివృద్ధి చేసినట్లు సకల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మునిసిపల్ కార్యాలయం,జిల్లా గ్రంథాలయం,ప్రజా భవన్,క్రీడా మైదానం,కళాశాలలు,ఆస్పత్రులు ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేసినట్లు పేర్కొన్నారు భారీగా హాజరైన ప్రజలు సబితమ్మకు మంగళహారతులు పట్టారు.క్రేన్ సహాయంతో భారీ పూలమాలను వేసారు.గులాబీ పూల వర్షం కురిపించారు.ఘనంగా స్వాగతం పలికిన వారందరికీ సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు. మరింత అభివృద్ధికి మరొక్కమారు బిఆర్ఎస్ ను ఆశీర్వదించాలని కోరారు.బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్థాయి..కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ లో రైతుల ఉసూరు పోసుకున్నారని,కాంగ్రెస్ పార్టీ పక్క రాష్ట్రంలో 3 గంటల విద్యుత్ ఇస్తున్నారన్నారు..రోడ్ షోలలో పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచకుండా,ఎన్నికలు ముగిసి ఫలితాలు రాగానే మళ్ళీ ధరలు పెంచుతారన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు మహేశ్వరం నియోజకవర్గములో ఆసరా పెన్షన్లు 576 కోట్లు,కళ్యాణలక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు,ముఖ్యమంత్రి సహాయనిది తో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు నియోజకవర్గములోని పట్టణ ప్రాంతాల్లో 16 కోట్లతో సమీకృత మార్కెట్ సముదాయాలు నిర్మిస్తున్నట్లు,8 కోట్లతో మోడ్రెన్ దోబీ ఘాట్ లు, గొర్రెల పంపిణీకి 42 కోట్లు,చేపల పంపిణీకి 5 కోట్లు,నియోజకవర్గములో 84 కుల సంఘాలకు స్థలాలు కేటాయించి ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు.మన మహేశ్వరం నియోజకవర్గములోని బడంగ్ పేట్,మీర్ పేట్,తుక్కుగూడ,జల్ పల్లి జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ట్ర%శీ%క్ లైన్లు నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు..తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు,ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్,నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లు,16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గములో 280 కోట్ల భారీ నిధులతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని పేర్కొన్నారు.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసినట్లు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.పురాతన దేవాలయాల అభివృద్ధికి 10 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.



## సిట్టింగ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య అని గెలిపిస్తే దళితులపై దాడి పెరుగుతాయి : మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

శంకర్పల్లి: నవంబర్ 22: ( వార్త మిర్రర్ న్యూస్) బిఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వ భూముల పై ఉన్న ధ్యాస ప్రజల పైన లేదని చేవెళ్ల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం అన్నారు. బుధవారం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన ప్రధాన చౌరస్తాలో కర్ణాటక బిజెపి పార్టీ ఎమ్మెల్యే చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్ తో కలిసి మాట్లాడుతూ ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య ని గెలిపిస్తే దళితులపై దాడులు పెరుగుతాయని అన్నారు. పట్టణ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి స్థానికులకు ఎవ్వరికీ ఇవ్వకుండా.. బయటి వాళ్లకు ఇండ్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు? బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని, కాబట్టి ప్రజలు ఒక్కసారి ఆలోచించి బిజెపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, సురేష్ యాదవ్, నాయకులు నరసింహారెడ్డి, సురేష్, రాజమౌళి, సంతోష్, శ్రీధర్ రెడ్డి, అశోక్ గౌడ్ ఉన్నారు.



## నల్లవెల్లి, ధర్మన్నగూడెం గ్రామాల నుండి హస్తం పార్టీలో చేరికలు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 22 యాచారం మండలం నల్లవెల్లి గ్రామ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. నల్లవెల్లి ధర్మాన్నగూడెం ఇరు గ్రామాల నాయకులకు మల్ రెడ్డి రంగారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



## పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై గడపగడపకు ప్రచారం అభివృద్ధిని చూసి కారుకు ఓటెయ్యండి ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిపైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం లో పాల్గొన్నారు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ మీ కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు భువనగిరి అభివృద్ధికై పళ్ళ శేఖర్ రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు మీ ముందుకు వచ్చే అబద్ధపు 6 గ్యారంటీల నాయకులను నమ్మొద్దని నమ్మి మోసపోవద్దని అన్నారు అభివృద్ధి సంక్షేమానికి మన మద్దతు తెలిపాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు



## భగవద్గీత శిక్షణ తరగతులు ప్రారంభం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 22.కోరుట్ల పట్టణం లోని గడిబురుజు వద్ద గల విశ్వ శాంతి ఇంగ్లీష్ మీడియం లో ఈరోజు భగవద్గీత శిక్షణ తరగతులు సీనియర్ పాత్రికేయులు మరియు అంద్రో పన్యాసకులు బట్టు హరికృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ముందుగా శ్రీ కృష్ణుని విగ్రహానికి అభిషేకాదులు నిర్వహించి తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, చీటీ సత్యంరావు లు మాట్లాడుతూ భగవద్గీత నేర్చుకోవడం వల్ల మంచి నడవడిక మరియు భాష పట్ల అవగాహన ఏర్పడి వాక్ శుద్ధి కలుగుతుందని విద్యార్థులు తమ విద్య లో చక్కని ప్రావిన్యాన్ని చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## దోచుకుని దాచుకునే వారుకావాల ? అభివృద్ధి చేసే వారిని గెలిపిస్తారా

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 22 శాసనసభ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కేతావత్ లాలు నాయక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం మధనాపురంలో గెలుపే లక్ష్యంగా స్థానిక గ్రామ నాయకులతో కలిసి గడప గడపకు బీజేపీ నినాదంతో విస్తృత ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లాలూ నాయక్ మాట్లాడుతూ మన దేశాన్ని విశ్వ గురువుగా నిలిపిన నరేంద్ర మోడీని బలపరిచేందుకు బిజెపికి ఓటు వేయాలని కోరారు.దేశంలో సమూల మార్పు కావాలంటే కమలం పార్టీని గెలిపించేయాలన్నారు. నన్ను ఆదరించి ఆశీర్వదించండి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.

## భార్యాభర్తల పంచాయతీలో రౌడీ మూకల దాడి ఒకరికి గాయాలు పరిస్థితి విషమం



నడిగూడెం,వార్త మిర్రర్ నవంబర్,22స్థానిక మండలం లో భార్యాభర్తల చిన్న పంచాయతీ చిలికి చిలికి గాలి వానగా మారి ఘర్షణకు దారి తీసి యువకుడు గాయాల పాలై మృత్యువుతోపోరాడుతున్న సంఘటన మండల కేంద్రంలో జరిగింది.గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన గుంజా మురళి అతని భార్యకు కొద్దిపాటి పంచాయతీ జరగగా భార్యపై మురళిచేయి చేసుకున్నాడు.దీంతో చేతికి ఉన్న గాజు పగలటంతో కుచ్చుకొని కొద్దిపాటి రక్తం రావటంతో బాధితురాలు స్థానికంగా ఉన్న బంధువు పల్లపు శీను ఇంటికి వెళ్ళగా చికిత్స చేయించి తల్లిదండ్రులకు కబురు చేయడం జరిగింది.ఈ విషయ మై వాడలో గల పెద్ద మనుషులు సమక్షంలో అమ్మాయిని మురళి ఇంటికి పంపించడం జరిగింది. ఈ విషయమై మురళి పల్లపు శీను పై ఆగ్రహం చెందాడు.మనసులో పెట్టుకున్న పల్లపు శీను ఖమ్మంలో ఉంటున్న తన బావమరిది దేవుళ్ళ వీరబాబుకు, బంధువులకు విషయం చెప్పటంతో వీరబాబు మూడు కార్లలో తమ10 మంది అనుచరులను తీసుకొని నడిగూడెం వచ్చి మురళి పై అతని అన్న గుంజ ఎల్లయ్య,తల్లి అచ్చమ్మ పై దాడి చేసి చితకబాదారు.ఈ దాడిలో గుంజా ఎల్లయ్య తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో 108 లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా పరిస్థితి విషమించటంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. తలలో గాయమై రక్తం పేరుకుపోవడంతో ఆపరేషన్ చేసి నట్లు డాక్టర్లు తెలిపారు. బాధితుడు ఎల్లయ్య అపస్మారక స్థితిలో మృతువుతో పోరాడుతున్నాడు.76 గంటలు తర్వాత ఆరోగ్య పరిస్థితిపై సూచనలు చేయనున్నట్లు డాక్టర్లు తెలిపారు.ఈ విషయమై బాధితుడి తల్లి గుంజా అచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నడిగూడెం ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు.

## నల్గొండలో ఈనెల 24న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్, టెన్నిస్, చెస్ జిల్లా జట్ల ఎంపిక

మిర్యాలగూడ, నవంబర్ :- 22 (వార్త మిర్రర్ )ఉ ఉమ్మడి నల్గొండ జిల్లా క్రీడ పాఠశాల సమైక్య , ఉమ్మడి నల్లగొండ జిల్లా (సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి, నల్లగొండ) టెన్నిస్, క్రికెట్, చెస్, జిల్లా జట్ల ఎంపిక ఈనెల 24వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఉదయం 9 గంటలకు జిల్లా జట్ల ఎంపిక జరుగుతుందని నల్గొండ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి జి, వాసు దేవరావు తెలియజేశారు. క్రికెట్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక అండర్ 14 సంవత్సరాల బాల,బాలికల జట్లను ఎంపిక చేస్తామని, టెన్నిస్, చెస్ ఇండోర్ స్టేడియంలో అండర్ 14, 17, బాల బాలికల విభాగాలలో ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక పార్టీలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు బోనాఫైడ్ సర్టిఫికెట్ ,ఇంటర్మీడియట్ వారైతే బోనాఫైడ్ తో పాటు పదవ తరగతి మెమో తో హాజరు కావలసిందిగా మనవి.



## తెలంగాణ వస్తే మన బతుకులు బాగుపడుతాయివేముల వీరేశం

నకిరేకల్ వార్తా మిర్రర్:కట్టంగూర్ మండల కేంద్రంలో శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేముల వీరేశం పాల్గొన్న శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ఆశ్వీరాదం తీసుకోవడానికి మీ వద్దకు రావడం జరిగింది ఈ ఎన్నికలు ధర్మం అధర్మం మధ్య జరుగుతున్న ఎన్నికలు కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని నడుపాటేడ్లు - ఒక్క బిజినెస్ నడుపుతుండు ఈ రాష్టంలో కెసిఆర్ ఆహంకరం పాలన పోవాలిబిఆర్ఎస్ పాలనలో నీళ్లు, నిధులు,నియామకాలు, ఎమి చేయలేదుతెలంగాణ వస్తే మన బతుకులు బాగుపడుతాయి అన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే - ఇచ్చిన తెలంగాణను అప్పుల పాలు చేశారుఅభివృద్ధి కోసమే పార్టీ మరిన వ్యక్తి - అయిటిపాముల లిఫ్ట్ ఎందుకు ప్రారంభించలేదుఈ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ రావాలని కోరుకుంటున్నారుకెసిఆర్ ఉద్యోగం పోతనే - మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయికాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి లబ్ధిదారులకు అందిస్తాం..నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, తప్పకుండా మీ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాద్యత నాది. ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రాజపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ "కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బిఅరెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బిఆరెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చామల భాస్కర్ చల్లూరు గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు,బిఆరెస్ సీనియర్ నాయకుడు గడమల్ల యదెంధర్ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



## మోదుగుబావి గూడెంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుబావి గూడెంలో బుధవారం రోజు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తకు ఓటు వేసి గెలుపుకు సహాకారం అందించాలని గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, కట్టెకోల శ్రీహరి గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిరంతరం పీడిత ప్రజల కోసం తపించిన కమ్యూనిస్టు విప్లవ యోధుడు గుర్రం యాదగిరి రెడ్డి

### "తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యుడు కీ ఎఎశేఎఎ కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతి సందర్భంగా




ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపం మా కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి.మూడుసార్లు ఎమ్మెల్యే అయినా ముప్పావుల జేబులో ఉండవు.నిరంతరం పీడిత ప్రజల కోసం తపించిన కమ్యూనిస్టు విప్లవ యోధులు.చిన్ననాటి నిజాం, దొరల, రజాకార్ల అకృత్యాలను అడ్డుకున్న మహాయోధులు.ఆంధ్ర మహాసభ మొదలు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సమరంలో సాహసిగా నిలిచారు.ఒకసారి ఎంఎల్ఏ అయితే తరతరాలకు సరిపోను సంపదలు కూడబెట్టుకుంటున్న నేటి రోజులు.మూడుసార్లు ఎమ్మెల్యే అయినా మునుపటి కూలిపోయిన పాత పెంకుటిల్లు తన విశ్వరూపంగా మలుచుకున్న మహనీయులు.అంతిమ సంస్కారాలు పార్థివ దేహాలు ఫామ్ హౌస్లోనో ప్రాభవానికి చిహ్నమైన పక్కా భవంతులలోనూ జరిగే అంతిమయాత్రా దృశ్యాలు ఇక్కడ లేనే లేవు.నిజాం కాలం నాటి కూలిన మట్టి గోడల పెంకుటిల్లు ముందు టెంటు కింద దర్శనమిచ్చిన ధీరోదాత్తులైన కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి పార్థివదేహం అనేక ప్రశ్నలను సమాజం ముందు ఉంచింది.ప్రజలను మరిచిన వాడు ప్రజలతో చివరిదాకా నిలుచున్నవాడు ఎవడు అని నిగ్గదీసినట్టుగా కనిపించారాయన.గుర్రం యాదగిరి రెడ్డి అంటే నిరంతర కార్యాచరణశీలి.గుర్రం యాదగిరి రెడ్డి అంటే నిలువెత్తు నిరాడంబరతగుర్రం యాదగిరి రెడ్డి అంటే ఎగురుతున్న సుత్తి కొడవలి జెండా.గుర్రం యాదగిరి రెడ్డి అంటే ఆకాశంలో అరుణతార.గుర్రం యాదగిరి రెడ్డి అంటే కూలీ చేతిలో కంకి కొడవలి.గుర్రం యాదగిరి రెడ్డి అంటే కార్మికుల చేతిలో సుత్తి కొడవలి.గుర్రం యాదగిరి రెడ్డి అంటే రైతన్న నాగలి.గుర్రం యాదగిరి రెడ్డి అంటే నిజాం గుండెల్లో పేలిన మర ఫిరంగి.గుర్రం యాదగిరి రెడ్డి అంటే 1940లలో మోత్కూర్ గడీపై జరిగిన దాడి.గుర్రం యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే అంటే ప్రతిపక్షాలకు ప్రాధాన్యతనిచ్చిన ప్రజాస్వామ్యం.పార్టీ నాయకులకే పనులప్పగిస్తున్న నేటి ఎమ్మెల్యేలు.నీ నా భేదం లేకుండా అందరికీ పనులప్పగించి ప్రజల ఎమ్మెల్యేగా మన్ననలు అందుకున్న మన కమ్యూనిస్టు ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి.గుర్రం యాదగిరి రెడ్డి అంటే ఆర్టీసీ బస్సు ప్రయాణం.గుర్రం యాదగిరి రెడ్డి అంటే సాధారణ ఆటో ప్రయాణం.కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి జీవన ప్రయాణం మొత్తం పేదోళ్లతో కలిసి నడిచిన వీరోచిత పోరాటపు ఆనవాళ్ళ ఆరాటం.ఆదర్శ కమ్యూనిస్టుగా ఆదర్శ ఎమ్మెల్యేగా జీవితం గడిపి ప్రజల మనసులలో నిండు స్థానం సంపాదించినగుర్రం యాదగిరి రెడ్డికి విప్లవ జోహార్లు విప్లవ జోహార్లు విప్లవ జోహార్లు అంటు కామ్రేడ్ శీలం స్వామి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



## రహీంఖాన్ పేట గ్రామ వాసి కర్రె జనపతి ఆకాలమృతికి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన కర్రె జనపతి అకాల మరణం చెందారు.ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సుధా గాని లింగయ్య ,దుంప యాదగిరి, కర్రే ఐలయ్య ,మెరుగుఅంజయ్య, దుంప పరశురాములు ,వల్లందాస్ మధు , సుధాగాని స్వామి, బొంగు నరసయ్య ,దుంప , బూడిద కుమార్, బూడిద ఆంజనేయులు, తదితరులు వారి కుటుంబానికి అందజేశారు.



## కూరెళ్ళ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత కోసం గడపగడపకు ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆలేరు అభివృద్ధి ప్రదాత గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్వీ కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, కూరెళ్ళ మత్స్యగిరి సోషల్ మీడియా కన్వీనర్, గడ్డం నగేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొనడం జరిగింది.



## మోట కొండూరు మండలం అభివృద్ధిలో మార్పు కావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి-బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం మోటకొండూరు మండల కేంద్రంలో జన ప్రభంజనంతో కొనసాగింది. ముందుగా ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి బస్టాండ్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల కేంద్రంలో ఉన్న ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహు ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు నుండి మోటకొండూరు మండల కేంద్రం నుండి ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ రమేష్,కో అప్షన్ సభ్యుడు,గాదె రాజీ రెడ్డి, కొలనుపాక గ్రామ యువకులు, బెడ్ బుడిగా జంగల కాలనీలోని పలు కుటుంబాలు,కాలనీ పెద్దలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య.సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు.



## గ్రామ నర్సరీలకు పాలిథిన్ కవర్ల పంపిణీ చేసిన ఏపీఓ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం కార్యాలయంలో బుధవారం రోజు గ్రామ నర్సరీలకు పాలిథిన్ కవర్లు పంపిణీ చేసిన ఏపీఓ బోడిగే రమేష్. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పదివేలు మొక్కలను పెంపకం చేయాలని అన్నారు. ఏర్రమట్టీకి, చెరువు పూడిక మట్టిని, పశువుల పేడను రోటోవేటర్తో మిక్స్ చేసి చాలి పట్టి కవర్లలో నింపి బెడ్లు పెట్టి నీరు పట్టి గింజలను కవర్లలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఏ దంతూరి శ్రీశైలం, ఏగు మల్లేషం, ఏఫ్ఏలు పోన్నగాని సత్తీష్, బూడిద స్వామి, గుర్రం సురేష్ నేత, ఎన్ రవిందర్ రెడ్డి, దంతూరి సుమలత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు మండలంలో బీర్ల ఐలయ్య ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం ఆత్మకూరు(ఎం మండలంలో కొనసాగుతుంది. మండలంలోని సిద్దాపురం, కప్రాయపల్లి, మోదుబావిగూడెం, కాముని గూడెం ,గ్రామాల్లో ,ఆత్మకూరు (ఎం)మండల ే ఇంద్రంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఘన స్వాగతం పలుకుతున్నారు.



## కెసిఆర్ నియంత పాలనకు చమరగీతం పాడుదాం

### కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకుందాం కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో బుధవారం రోజు రెడ్డివాడ, పోచమ్మవాడలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబం చేతిలో బందీగా మారిపోయిందని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు అని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీళ్లు ఎక్కడ రాలేదు? నిధులు రాలేదు? నియామకాలు చేయలేదు? గత 9 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ పరిపాలనతో పేద దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు విసుకు చెందారని ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుద్దామని ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలుపరచి పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందాని ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో గాయపాక స్వామి, కారకాల పోచయ్య, బర్రె యాదగిరి, తోట మహేందర్, నువ్వుల రాజు, పోకల నాగరాజు, గోపే బాబు, బర్రె నరేందర్, రాము, మోహన్, మహేష్, సాయి ,మల్లేష్, ప్రభాకర్, ఈశ్వర్, ఓంకార్ ,కిరణ్, తరుణ్ తదితరులు పాల్గొని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది.



## ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ తోపాటు యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల టౌన్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పరిశ్రమలు, సమాచార సాంకేతిక(ఐటీ) శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , శాసనసభ సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , టిఎస్ టిటిసిఎల్ చైర్మన్ పల్లె రవికుమార్ , మాజీ శాసనమండలి సభ్యులు కర్నే ప్రభాకర్ , నియోజకవర్గ మరియు మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్య గెలుపు కోసం తిమ్మాపురం లో గడపగడపకు ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ కాంగ్రెసు పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్య గెలుపుకు తమవంతు సహాయంగా ఓటు వేయాలని కోరుతూ కాంగ్రెసు పార్టీ ఆరు పథకాల గురించి వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గొడ్డటి ఎల్లయ్య, ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య, మాజీ సర్పంచ్లు కోస్న కిష్టయ్య, కోస్న లక్ష్మమ్మ, సీనియర్ నాయకులు తుమ్మల సుదర్శన్ రెడ్డి, దీగోజు నర్సింహ చారి, తోల్పునూరి రాజయ్య గౌడ్,బట్టు యాదగిరి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, తుమ్మల బాస్కర్ రెడ్డి, కోమిరెల్లి వెంకట్ రెడ్డి, బొంత మల్లేషం,నోముల లక్ష్మినర్సింహ రెడ్డి తదితర కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## మనం ఫౌండేషన్,నటరాజ్ అకాడమీ తరపున గరుడ పురస్కారం అందుకున్న కూరెళ్ళ వాసి గడ్డం రామనర్సయ్య





ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామ నివాసి అయిన గడ్డం రామనర్సయ్య మనం ఫౌండేషన్,నటరాజు అకాడవీఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఉత్తమ సింధు యక్షగాన కళాకారునిగా గుర్తించి,స్వర్ణ కంకణ పురస్కార గ్రహీత డాక్టర్ రామ్మోహన్ రావు చేతుల మీదుగా బంగారు గరుడ పురస్కారము అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ నా చిన్నతనం నుండి మా నాన్నతో మా అన్నదమ్ములతో మా బంధువులతో స్త్రీ పాత్ర పురుష పాత్రలు పోషించి గోసంగి పురాణాలతో



ఎన్నో గ్రామాలలో అలాగే సెంట్రల్ గవర్నమెంట్ అలాగే స్టేట్ గవర్నమెంట్ తో కలిసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను చైతన్యపరిచి,సమ సమాజ నిర్మాణం కొరకు చాలా కష్టసుఖాలను ఎదిరించి,ఎప్పుడు ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరినీ మంచి మార్గంలో తీసుకుపోయే విధంగా, నాటకాలు ప్రదర్శించి కళామతల్లి ముద్దుబిడ్డగా జన్మించి నందుకు చాలా గర్వంగా ఉంది,అదే విధంగా నేటికీ భాగవతాలు యక్షగానాలు నాటకాలు మరుగున పడిపోవడం చాలా బాధాకరం,ఎందుకంటే ఒక మంచి చెడులు యక్షగానాలు చూసి నేర్చుకునే వాళ్ళం. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ సహృదయంతో స్పందించి ఇలాంటివి మరుగున పడిపోకుండా చూసుకునే విధంగా మన అందరి బాధ్యతగా భావిస్తున్నాను.అలాగే మీ అందరి ఆధారాభిమానాలతో ఇలాంటి ఎన్నో పురస్కారాలు అందుకుంటున్నందుకు ముందుగా మనం ఫౌండేషన్,నటరాజ్ అకాడమీ సంస్థకి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు.





## కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం జువ్వాడి నరసింగ్గరావు

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 22:మెట్ పల్లి మండలం వేంపెట్ గ్రామం నుండి ముత్యం పేట్ షుగర్ ఫ్యాక్టరీ వరకు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణా రావు ,కొమిరెడ్డి కంచంద్ పాదయాత్ర నిర్వహించారు. ఫ్యాక్టరీ మూతపడిన దినం నుంచి ఇప్పటివరకు ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయాలని ఆమోదయోగ్యమైన రీతిలో కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.జువాడి కృష్ణారావు వేంపేట గ్రామం నుంచి ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ వరకు పదో నిరసన పాదయాత్ర చేపట్టడం జరిగింది అనంతరం ఫ్యాక్టరీ ముందట జరిగిన నిరసన కార్యక్రమంలో మన కాంగ్రెస్ అభ్యర్థి మన జువ్వాడి నర్సింగ రావు మరియు సుప్రీంకోర్టు న్యాయవాది కాంగ్రెస్ యువ నాయకులు కరంచంద్ పాల్గొనడం జరిగింది..మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద చెరుకు రైతుల బాగుకోసం చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ నాటి నుంచి నేటి వరకు ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఆరు గ్యారంటీతోపాటు షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు వేంపేట గ్రామ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ , డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్ ,అడ్వకేట్ అబ్దుల్ హఫీజ్ అందే మారుతి బాపూజీ దాసరి బాబు కాంగ్రెస్ నయకులు తదితరులు పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్సీ ఎల్మినేటీ కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ లో మాజీ మంత్రి దివంగత నేత ఎల్మినేటీ మాధవరెడ్డి సోదరుడు మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణా రెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.మరియు బిఆర్ఎస్ నాయకులు ఎండి సాజిద్ , యాట కుమార్ , డొప్ప వెంకటేష్ , బచ్చు వెంకటేష్ , ఎండి మోహిన్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్సీ కృష్ణారెడ్డికి తెలియజేసారు..



## తండాల అభివృద్ధిని చూసే బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంగోవిందు తండా గ్రామం నుండి బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 మంది బిఆర్ఎస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి అభివృద్ధి పనులు చూసి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ధీరావత్ లింగా నాయక్(8వ వార్డు),మెగావత్ భాస్కర్ నాయక్ ,మెగావత్ పరమేష్ నాయక్,మోహన్ నాయక్,లింగా నాయక్, తదితరులను పార్టీలోకి ఆహ్వానించారు.



## మాదాపురంలో గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో ఆలేరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 22 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో బుధవారం రోజు ఏర్పాటు చేసిన గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో ఆలేరు నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజనులు అంతా తన బలమని ప్రస్తావించారు మరియు గిరిజనులు భారీగా తరలివచ్చి తనకు స్వాగతం పలికినందుకు మద్దతుగా ఉన్నందుకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని బడుగు బలహీన వర్గాల రాజ్యం రావాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కోరారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 22చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో 32, 33 బూత్ లలో జరగబోయే నవంబర్ 30న మునుగోడు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నది తథ్యం, ప్రభుత్వం ఏర్పాటు మరుక్షణం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని ఓటర్లకు తెలియజేసారు. మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని నవంబర్ 30న జరిగే ఎన్నికలలో భారీ మెజార్టీతో రాజగోపాల్ రెడ్డి గారి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 32, 33 బూతుల ఎన్నికల ఇంఛార్జి బొబ్బిళ్ళ మురళి,బూతు అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్, ఉడుగు వెంకటేష్ గౌడ్, నాయకులు మాదాని గోపాల్, మాదాని ఎల్లప్ప, ఎర్రబోతు దయాకర్ రెడ్డి, కొరిమి రమేష్, ఎండి పరాజ్, జె. లింగస్వామి, సిహెచ్ అరవింద్, ఎండి ముక్రద్, తదితరలు పాల్గొన్నారు.,



## కాంగ్రెస్ పార్టీలోకి తక్కల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేదరి శోభారాణి ఏసు

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్22దేవరకొండ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి తక్కల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేదరి శోభ రాణి ఏసు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహ్మరెడ్డి, రవీందర్ గౌడ్, పోతవని రామస్వామి గౌడ్, కర్రె మల్లప్ప, ఇ. నరసింహ్మా. మేతరీ శ్రీనివాస్,అశోక్ గౌడ్, లపాల్గొన్నారు.



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి

### ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు

### స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి.

### ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 22:శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణం లో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను, అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్నీ ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు పోకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాల గురి చేసిన భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాటు డి.ఎస్.పి రవీంద్ర రెడ్డి, మెట్ పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎస్.ఐ లు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ కేటీఆర్ రోడ్ షో ఫుల్ సక్సెస్.! బిఆర్ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిచౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కేటీఆర్ రోడ్ షో ఫుల్ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో గెలుపుపై బీమా వ్యక్తం చేస్తున్నారు నారాయణపూర్ గ్రామం నుంచి బైక్ ర్యాలీ గా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు నారాయణపూర్ మండలం చౌటుప్పల్ మండలాలతో చౌటుప్పల్ పట్టణ కేంద్రం గులాబీమయం అయింది బిఆర్ఎస్ శ్రేణుల్లో కేటీఆర్ వెంబడి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ రావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో అంతుపట్టని ఆనందంతో కేరింతలు వేశారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు తిరుగులేదని కేటీఆర్ రోడ్ షో తో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కేటీఆర్ రాక తో బిఆర్ఎస్ విజయానికి తిరుగు లేదని నాయకులు కార్యకర్తలు భీమాతో ఉన్నారు మునుగోడు ఉప ఎన్నిక హామీలను నెరవేర్చి మునుగోడు గడ్డపై అడుగుపెట్టిన కేటీఆర్ ని మునుగోడు నియోజకవర్గం ప్రజలు అభినందిస్తున్నారు మునుగోడు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి మద్దతు తెలుపుతున్నారని మునుగోడు నియోజకవర్గంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని రాజకీయ నిపుణులు విశ్లేషకులు తెలుపుతున్నారు





## జనసేన,బీజేపీ లా భారీ బైక్ ర్యాలీ

మందమర్రి, నవంబర్ 22,వార్త మిర్రర్:-జనసేన పార్టీ అధ్యక్షుడు పవన కళ్యాణ్ ఆదేశాలమేరకు తెలంగాణలో బీజేపీ,జనసేన పార్టీ పొత్తులో భాగంగా చెన్నూర్ నియోజకవర్గం బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ దేవాలయం నుండి క్యాతనపల్లి, రామకృష్ణపూర్ ల మీదుగా మందమర్రి మార్కెట్ యాపల్ వరకు చెన్నూర్ నియోకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ కి మద్దతుగా సుమారు 200 మంది జనసేన పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు, బిఎస్యు విద్యార్థి సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆవుల సాగర్, చెన్నూరు నియోకవర్గ నాయకులు వడ్లకొండ జీవన్, పిట్టల సుధాకర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మందమర్రిలో నిర్వహించని విలేకరుల సమావేశంలో ఆవుల సాగర్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా బీజేపీ ఒక బలమైన శక్తిగా అవతరించనుందని,దుర్గం అశోక్ లాంటి నాయకునికి చెన్నూర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని,బీజేపీ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని తెలిపారు. జిల్లా ఇంచార్జ్ సైదాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు తెలంగాణలో బీజేపీ పార్టీకి మద్దతుగా జనసేన పార్టీ బిజెపి తో కలిసి పనిచేస్తామని, రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ, జనసేన పార్టీ పొత్తు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మైన మార్పు తీసుకొని వస్తుందన్నారు.స్థానికుడైనా దుర్గం అశోక్ ను చెన్నూర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా జనసేన పార్టీ ఇంఛార్జి సైధాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తన్నీర్ మధుకర్, నాయకులు రమేష్, అర్చనపల్లి చరన్, వినయ్, అజయ్, కిరణ్, శ్రావణ్, ప్రణయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీరమల్ల కార్తీక్ గౌడ్ జన్మదిన వేడుకలు

### పుట్టిన రోజు వేడుకలకు హాజరైన

### జాజుల శ్రీనివాస్ గౌడ్, కస్తూరి చరణ్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీమునుగోడు నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ,కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ విచ్చేసి ఆయనను సన్మానించి అనంతరం ఆయనతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ బీసీ సంఘం తరఫున సమస్యల పైన పోరాడుతూనే ఉంటానన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఇబ్బందులు జరగకుండా ఆపదలో ఉంటానని పేర్కొన్నారు.. జన్మదిన వేడుకలకు విచ్చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్నె యాదయ్య గౌడ్,నాయకులు అంతటి ధన్ రాజు గౌడ్,బిసి నాయకులు పందుల కార్తిక్ గౌడ్,బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, భాను, కిషోర్,శివ, బీసీ యువజన నియోజకవర్గ నాయకులు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఉపసర్పంచ్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంబావితండా అధికార బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వెంకంబావి తండాలో మెజార్టీ ఓట్లను కాంగ్రెస్ పార్టీకి వచ్చేలా కృషిచేస్తానని అన్నారు.ఇప్పటికే తండా మొత్తం రాజగోపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలునాయక్, శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరిగూడలో ఆరు గ్యారెంటీ

## వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్22 ఉప్పరిగూడ గ్రామంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం గడపగడపకు బుధవారం ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు జై కొడుతున్న గ్రామ ప్రజానీకం ఉప్పరిగూడలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల 2500,కేవలం 500 కి వంటగ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ప్రతి ఏట రైతుకు కౌలు రైతులకు ఎకరానికి 15000, వ్యవసాయ కూలీలకు 12000, వరి పంటకు 500 బోనస్, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్లు ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇంటి స్థలం నిర్మాణ కోసం ఐదు లక్షల రూపాయలు,ఉద్యమకారులకు 250 ఇంటి స్థలం, యువ వికాసం, విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత వృద్ధుల,వితంతులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు చేనేత కార్మికులు ,పేదలకు 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా గడప గడపకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పరగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోసు పల్లి వీరేష్ కుమార్, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూడిద రామ్ రెడ్డి, ఎను భరత్ రెడ్డి, మడుపు వెంకటేష్, ధర్మారెడ్డి, నరాల సురేందర్, ఎన్ నవీన్ కుమార్, బూడిద శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మడుపు శివ, ఓరిగంటి రాజు గౌడ్ , రజనీకాంత్, దండేశివ యాదవ్, కొంగరి అర్జున్, కొంగరి నరసింహ్మా, మడుపు మునీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నం మండల్ కిసాన్ సేల్ వైస్ ప్రెసిడెంట్ కొంగర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ గెలుపుకు మహిళలే ముందుండాలి

## కేసీఆర్ ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వం

### బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికెసిఆర్ ప్రభుత్వానికి మహిళలే మద్దతుగా నిలవాలని మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ దేనాని అన్నారు ర్యాకల శ్రీనివాస్ మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం పేద కుటుంబాల మహిళలకు ప్రతినెల 3000 / రూపాయలు జీవన భృతి.! అందజేసేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు గ్యాస్ సిలిండర్ 400కే లభిస్తుందని తెలిపారు ప్రతి పేద కుటుంబానికి "కేసీఆర్ భీమా" లభిస్తుందని "అన్నపూర్ణ పథకం "ద్వారా ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం లభిస్తుందని తెలిపారు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ అందజేసే ఏకైక నాయకుడు కేసీఆర్ అని తెలిపారు ఇంటికి పెద్ద మామగా పెళ్లయిన ఆడపడుచుకు "కళ్యాణ లక్ష్మి "షాది ముబారక్"లక్ష రూపాయలు అందజేస్తున్న నాయకుడు కేసీఆర్ అని తెలిపారు"న్యూట్రిషన్ కిట్లు" కేసిఆర్ కిట్లు"చదువుకునే అమ్మాయిలకు రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి అద్భుతమైన నాయకుడు కేసీఆర్ అని ప్రతి ఒక్కరూ.! అభివృద్ధిని చూసి సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రతి మహిళకు తెలియపరుస్తూ ఇంటిది ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ర్యాకల శ్రీనివాస్

# డబుల్ ఇంజిన్ సర్కార్ మాట తప్పేది సీఎం కేసీఆర్?.. మాట నిలబెట్టుకునేది ప్రధాని మోదీ

### తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ రిజర్వేషన్

### బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

### వెనుకబడిన వర్గాల వారు సీఎంకు పనికిరారా.. బీజేపీ

### జాతీయ కార్యవర్గ సభ్యుడు,

### మాజీ రాజ్య సభ సభ్యుడు గరికపాటి మోహన్ రావు



వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 22 నీళ్లు, నిధులు, నియామకాల పేరిట అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు పదేళ్ల కాలంలో ఒరగబెట్టిందేమీ లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పే మనిషని, కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ మాట నిలబెట్టుకొని అమలు చేసే మనిషి అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ప్రచార కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కారు వస్తే బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. ములుగులో బీజేపీ జిల్లా అధ్యక్షు డు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన, మాజీ మంత్రి చందూలాల్ కొడుకు, బీజేపీ అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ సంకల్ప సభకు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి మోహన్ రావుతో పాటు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి ప్రహ్లాద్ తండ్రి చందూలాల్ పట్టుబడితే అనుకున్నది సాధించే వరకు వదిలి పెట్టడని పేర్కొన్నారు. యువకు డైన ప్రహ్లాద్ ను గెలిపించుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదని, కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.9వేలు ఎరువుల సబ్సిడీ రూపంలో ఇస్తోందన్నారు. బీజేపీ మేనిఫెస్టో అంటే భగవద్గీత, ఖురాన్, బైబిల్ లతో సమానమని, అలాంటి ప్రజలకు మేలుచేసే అంశాలతో బీజేపీ మేనిఫెస్టో ప్రకటించిందన్నారు. సీఎం కేసీఆర్ వరి కొనుగోలులో తరుగు పేరుతో కోతలు పెట్టి, అకాల వర్షాలకు దెబ్బతింటే ధరలు తగ్గించి కొంటే పీఎం మోదీ మాత్రం రూ.2200ల నుంచి రూ.3100లకు ఇస్తా అని ప్రకటించడం రైతులకు వరం అన్నారు. బీజేపీ ప్రభుత్వం వస్తే గింజ కూడా తరుగు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మహిళలకు ఏడాదికి 4గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తా మని, రూ.4200ల కోట్ల వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. వెనుకబడిన వర్గాలకు ముఖ్యంగా విద్య, వైద్యం ఇబ్బందికరంగా ఉందన్నారు. అందుకుగాను బీజేపీ ప్రభుత్వంలో పేదలకు ఉచిత వైద్యం, విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీషు బోధన అందజేస్తామ న్నారు. సీఎం కేసీఆర్ రైతులు చనిపోతే బీమా ద్వారా రూ.5 లక్షలు చెల్లిస్తామని చెబుతున్నార ని, కానీ ప్రధాని మోదీ మాత్రం రైతు చనిపోకుండా కుటుంబంతో సంతోషంగా ఉండేందుకు లాభసా టిగా వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మంత్రులు, ఐఏఎస్లు, ఐపీఎస్లను కలిసేందుకు సమయం ఇవ్వరని, అలాంటిది ప్రజలను ఎలా కలుస్తారని ఆరోపించారు. ప్రజల వద్దకు రాని సీఎం అవసరమా,54శాతం జనాభా ప్రకారం బీసీ ముఖ్య మంత్రి కావాలో ప్రజలు తేల్చుకో వాలని పిలుపునిచ్చారు. దేశంలో 4కోట్ల మందికి ఇండ్లు కట్టించామ ని, గృహలక్ష్మీ ద్వారా ఇచ్చిన రూ.3లక్షల పత్రాలు చెల్లనివేనని ఈటల విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో వందలమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. 17పేపర్లు లీకేజీలు చేసి యువతలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ములుగు ప్రాంత ప్రజలు సమ్మక్క, సారలమ్మల వారసులని, అమ్మవార్ల పేరుమీద పీఎం మోదీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయా న్ని ఏర్పాటుచేసి రూ.900కోట్లు మంజూరు చేశారన్నారు. యునెస్కో గుర్తింపుకు కేంద్రం కృషిచేసిందని, మేడారం పండుగకు జాతీయ హోదా కృషి చేస్తామన్నారు. ములుగులో బీజేపీ అభ్యర్థి గెలిస్తే బస్ డిపో ఏర్పాటు చేస్తామని, ఎన్నో ఏళ్ల కళగా ఉన్న రాజుపేటను మండలంగా చేస్తామని, ఆర్టీసీని బలోపేతం చేస్తామన్నారు. బీసీలు ముఖ్యమంత్రులు కావొద్దా.. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావుతెలంగాణ ప్రాంతంలో 54శాతంగా ఉన్న బీసీలు ఎందుకు ముఖ్యమంత్రి కావొద్దని మాజీ రాజ్య సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు ప్రశ్నించారు. బీజేపీ కేంద్ర కోర్ కమిటీ సమావేశంలో తాను ఈ విషయాన్ని ఆరునెలల క్రితమే చర్చించానని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఓసీలు ముఖ్యమంత్రి అవుతారని, బీసీ సీఎం కావాలంటే బీజపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చా రు. ములుగు నియోజకవర్గంలో టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. టీడీపీ నుంచి రాజకీయ ప్రవేశం చేసిన చందూలాల్ కొడుకు డాక్టర్ ప్రహ్లాద్ ఈసారి బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా బరిలో నిలిచారని, టీడీపీ శ్రేణులు ఒక అవకశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, వెనుకడిన వర్గాల ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. 30ఏళ్లుగా తన జాతికోసం కొట్లాడిన మందకృష్ణ మాదిగా ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రధాని నరేంద్రమోదీ ముందు ఉంచారని, ఆ దిశగా బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నా రు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ మాయమాటలు నమ్మి మోసపోవ ద్దని కోరారు. ములుగులో గిరిజన యూనివర్సిటీతోపాటు రానున్న రోజుల్లో సాంకేతిక పరమైన యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ములుగులో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఆలస్యం కావడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. ములుగుకు రైల్వే లైన్ ఏర్పాటు చేసేందుకు సర్వే జరుగుతోందని, ములుగు జిల్లాలో పస్రా మణుగూరు వరకు రైలు నడువ నుందన్నారు. అందుకుగాను రూ.9కోట్లను బడ్జెట్ లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం చేసేదే చెబుతుందని గరికపాటి వెల్లడించారు. ఒక్క అవకాశం ఇవ్వండి పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ప్రహ్లాద్కొంతమంది దుష్ప్రచారాలతో 2018లో మా నాన్న చందూలాల్ ను ఓడించారని, ములుగుకు 1989లోనే ఆర్డీవో కార్యాలయం తీసుకువచ్చి ప్రజలకు పాలన చేరువచేసిన ఘనత అజ్మీర చందూలాల్ ది అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కోర్టు, మార్కెట్ యార్డు ఇలా ప్రతీ గ్రామంలో ఏదో ఒక అభివృద్ధి పనుల్లో శిలాఫలకాలపై ఆయన పేరు ఉంటుందన్నారు. 2018లో గెలిచిన పాలకులు ములుగును ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ శంకుస్థాపన చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.5కోట్లతో ప్రారంభించిన మినీ స్టేడియంలను ఎందుకు పూర్తిచేయలేదని బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. మా నాన్న బతికుండగా రూ.150కోట్లు మంగపేట వద్ద ఉన్న గోదావరి కరకట్ట కోసం నిధులు మంజూరు చేస్తే కాంట్రాక్టర్లతో పనులు చేయించలేని స్థితిలో పాలకులు ఉన్నారని ప్రహ్లాద్ విమర్శించారు. గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు, ఇలా అన్ని మండలాల్లో చందూలాల్ చేసిన అభివృద్ధి తప్ప మరొకరు చేసిందేమీ లేదని, ఆయన కుమారునిగా బరిలో ఉన్న తనకు ఒక్క అవకాశం ఇస్తే పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తానని ప్రహ్లాద్ స్పష్టం చేశారు. ములుగు కు ముఖ్యమంత్రి స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ ఇచ్చింది లేదని ఆరోపించారు. ములుగును జిల్లాగా చేసేందుకు చందూలాల్ కృషి మరువలేనిదన్నారు. 2018ఎన్నికల హామీగా ఇచ్చిన మల్లంపల్లిని 2023వరకు ఎందుకు చేయలేదని, ఇప్పటికీ మల్లంపల్లి మండల ఏర్పాటుకు అడ్డంకులు ఉన్నాయన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజలకు సేవచేసే అవకాశాన్ని కల్పించాలని, ములుగు ఏజెన్సీలోని గిరిజనులు, ఆదివాసీ సోదరులకు అండగా ఉంటానని, వారి హక్కులకు భంగం కలుగకుండా గిరిజనేతరుల సమస్యలు కూడా పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు వచ్చాయని, ఆయుష్మా న్ భారత్ తో రూ.10లక్షల వరకు ఉచిత కార్పోరేట్ వైద్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. ఫసల్ బీమాతో రైతుల పంట నష్టానికి పరిహారం దక్కుతుందని, రైతు బీమాతో రైతులు చనిపోతే డబ్బులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పోతే డబ్బులు ఇస్తామంటోందని, ప్రదాని మోదీ రైతులను కుటుంబాలతో సుఖంగా బతికేలా వ్యవసాయాన్ని లాభసాటి చేసే ప్రయత్నం చేస్తు న్నారన్నారు. బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉన్న బీజేపీని ఆదరించాలని, తనను గెలిపించుకొని సేవచేసే భాగ్యం కల్పించాలని డాక్టర్ ప్రహ్లాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయ సంకల్ప సభకు సుమారు 10వేల మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడా సురేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకు లు నరహరి వేణుగోపాల్ రెడ్డి, సరోత్తం రెడ్డి, రాష్ట్ర మేకల గొర్రెల పెంపకం దారుల సంఘం మాజీ చైర్మన్ కన్నబోయిన రాజయ్య యాదవ్, బిజెపి ఎన్నికల నిర్వహ ణ అధికారి నాంపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ వెంకటరమణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, భూక్యా రాజు నాయక్, భూక్య జవహర్లాల్ నాయక్, వాంకుడోత్ స్వరూప, జిల్లా ఉపాధ్యక్షుడు అడప బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, ఇమ్మడి రాకేష్ యాదవ్, డి.వాసుదేవరెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు జిల్లా మండల పదాధికారులు పాల్గొన్నారు.




## పినపాక గడ్డ పై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### ఐక్యమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ

### అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు నీ గెలిపించాలి

### మండల ముఖ్య కార్యకర్తల సమావేశంముఖ్య అతిథులుగా


### పాల్గొన్న పుల్లారెడ్డి,సోదెం కుటుంబరావు,వట్టం నారాయణ దొర

పోటు రంగారావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 22(వార్త మిర్రర్): కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి,గిరిజన సంఘం రాష్ట్ర ఉపాఅధ్యక్షులు సోదెం కుటుంబరావు,టిడిపి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వట్టం నారాయణ దొర, టిఎన్టియుసి అధ్యక్షులు పోటు రంగారావు హాజరయ్యారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గతంలో లాగానే పినపాక నియోజకవర్గ గడ్డమీద ఎగిరే జెండా కాంగ్రెస్ పార్టీ జెండా నేనని తెలిపారు.కాంగ్రెస్ ఓట్ల తో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే, తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్ది నట్టు కాంగ్రెస్ పార్టీని ప్రజలను మోసం చేశారని దీనిని నియోజకవర్గ ప్రజలు ఎంత మాత్రం మరచిపోరని దీనికి సమాధానం వచ్చే ఎన్నికల్లో చూపిస్తారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో భయం పట్టుకుందని అక్రమంగా సంపాదించిన డబ్బుతో నాయకుల్ని కొనుకుంటున్నారని,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత హామీలతో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నరని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనతో అప్పుల పాలయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.క్కర్ స్కాం, లీక్ ల స్కామ్ తో రాష్ట్ర ప్రతిష్టను భ్రష్టు పట్టించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్నిదే అని ఏద్దేవ చేశారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించారని అన్నారు.పినపాక నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, వైయస్సార్టీపీ, టీజేఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమండల సిపిఐ పార్టీ కార్యదర్శి వంగరి సతీష్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సిరి శెట్టి కమలాకర్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, షేక్ రఫీ, దంచనాల రాము, కాంగ్రెస్ సిపిఐ టిడిపి పార్టీల జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్ 22:ఆలేరు పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన ముఖ్య పార్టీ నాయకుడు సంగి నీలయ్య, బి ఆర్ ఎస్ పార్టీ ని వీడి, బుధవారం రోజున ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏం ఎల్ ఏ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సంగి నీలయ్య మాట్లాడుతూ, బిర్లా ఐలయ్య సేవకు ముగ్ధులై మరియు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల 2500, కేవలం 500 కి వంటగ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ప్రతి ఏట రైతుకు కౌలు రైతులకు ఎకరానికి 15000, వ్యవసాయ కూలీలకు 12000, వరి పంటకు 500 బోనస్, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇంటి స్థలం నిర్మాణ కోసం ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 ఇంటి స్థలం, యువ వికాసం, విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత వృద్ధుల, వితంతులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు చేనేత కార్మికులు ,పేదలకు 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా ఇలాంటి పథకలు మన మధ్య తరగతి కుటుంబాలకు చాలా బాగా ఉపయోగపడతాయని,రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య ని ఆలేరు నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు. జై కాంగ్రెస్ జై బీర్ల ఐలయ్య.



## 9వ వార్డులో కాంగ్రెస్

## అభ్యర్థి వేముల వీరేశం మద్దతుగా ప్రచారం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం కి మద్దతుగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే లాభాల గురించి అభ్యర్థులకు కాంగ్రెస్ కార్యకర్తలు వివరిస్తున్నారు వేముల వీరేశం గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ కే ఇబ్రహీం, ఎరుపుల పరమేష్, సళ్ళ రాజు,కలెం నరసింహ ,కోనేటి కృష్ణ, దేవేందర్ గౌడ్, నరేష్ గౌడ్, కుక్కల మోహన్, కోసనం అశోక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# డబ్బు సంచులతో ఓట్లు కొనచ్చని కోతల రెడ్డికి బుద్ధి చెప్పాలి

**ఎమ్మెల్యేగా గెలిచి నాలుగేళ్లు నియోజకవర్గాన్ని పట్టించుకోని కోమటిరెడ్డి**

**కోమటిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ అభివృద్ధి శూన్యం... అసలు మనకు ఎమ్మెల్యే ఉన్నాడా అనే దుస్థితి**

**ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత 600 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు : మంత్రి కేటీఆర్**

**రోడ్ షో తో గులాబీమయమైన చౌటుప్పల**

**ప్రజాస్పందన చూసి గెలుపు కోసుకుంట్ల దేనని అంటున్న రాజకీయ పరిశీలకులు**

**భారీ సంఖ్యలో తరలి వచ్చిన ప్రజలు, బీ ఆర్ ఎస్ కార్యకర్తలు**

**అధికారం కోసం కాదు... మన ప్రాంత అభివృద్ధి కోసమే మరొకసారి నాకు అవకాశం ఇవ్వండి**

**మునుగోడు నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్న ప్రభాకర్ రెడ్డి**









(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )

ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గాన్ని ఏనాడు పట్టించుకోలేదని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఏనాడు కూడా నిధులు తీసుకొచ్చే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. బీ ఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షో సందర్భంగా చౌటుప్పల్ పట్టణం అశేష జన సందోహంతో గులాబీమయం అయింది. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... 2018 ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ డబ్బు మదంతోని అరాచకాలకు పాల్పడి ప్రజలను మోసం చేసి చిన్న పొరపాటు వల్ల గెలిస్తే నాలుగు సంవత్సరాలు కనీసం నియోజకవర్గం వైపు చూడలేదన్నారు. ప్రజలకు ఏనాడు అందుబాటులో లేనని అసలు ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనే విధంగా మునుగోడు ప్రజలు తీవ్ర ఇబ్బందులను పడ్డారని తెలిపారు..

**తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపా...**

తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపిన వాడినని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తానేమి అల్లాటప్పగా రాజకీయాల్లోకి రాలేదని, ప్రజల ఆశీస్సులు, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దీవెనలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014లో నన్ను ఆదరించి టికెట్ ఇస్తే, ప్రజలు నామీద నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. 2014 నుండి 18 వరకు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. ఫ్లోరైడ్ ను తరిమికొట్టానని, ప్రతి ఊర్లో సిసి రోడ్లు నిర్మించానని, గ్రామ పారిశుధ్యం వెల్లువిరిసెల అనేక చర్యలు తీసుకున్నారని చౌటుప్పల్ మున్సిపాలిటీకి అత్యంత నిధులు తీసుకువచ్చానని అన్నారు . దండు మల్కాపురంలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కు తీసుకువచ్చాన ఘనత బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని దేనిని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు..

**18 వేల కాంట్రాక్టుకు అమ్ముడుపోయిన రాజగోపాల్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపికి 18 వేల కోట్ల కాంట్రాక్టు కు అమ్ముడుపోయి ఉప ఎన్నిక తీసుకువస్తే ప్రజలు కర్రలు కాల్చి వాత పెట్టారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే 600 కోట్ల రూపాయలు మునుగోడు నియోజకవర్గానికి తీసుకువచ్చి చౌటుప్పల్లో వంద పడకల ఆసుపత్రి, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, విద్యుత్ లైట్స్ పల్లె ప్రకృతి వనాలు ప్రతి ఊరికి బీటీ రోడ్లు నిర్మాణం చేశామని తెలియజేశారు...మర్రిగూడలో 30 పరకాల ఆసుపత్రి ఏర్పాటు చేశామని వివరించారు.... ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ప్రతి ఒక్కటి నెరవేర్చమని ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ మునుగోడును ప్రగతిని ముందుకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. కేటీఆర్ మునుగోడు నియోజకవర్గం వర్గాన్ని సొంత నియోజకవర్గంగా భావించి దత్తత తీసుకొని అనేక రకాల నిధులు వరద పారించారని ఈ సందర్భంగా కొనియాడారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి 45 కోట్లు హెచ్ఎండిఏ ద్వారా 100 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి మండలంలో సుమారు 25 నుంచి 30 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టమని తెలియజేశారు... మొత్తంగా సంక్షేమ పథకాలు ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, దళిత బంధు, రైతు బీమా, రైతుబంధు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను అందరికీ అర్హులకు అదే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు... ప్రజల గురించి ఆలోచిస్తున్నా తనని మరొకసారి అవకాశం ఇవ్వాలని .... కేవలం డబ్బుల కోసం రాజకీయాలు చేసి డబ్బులతోనే జనాలను కొనొచ్చు అని భావిస్తున్న కోతల రెడ్డి బ్రదర్స్ కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు కోమటిరెడ్డి బ్రదర్స్ తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ ప్రాంతంలో పుట్టిన వాడిని ఈ ప్రాంతంలో పెరిగిన వాడిని ఈ ప్రాంత సమస్యల పట్ల సమగ్ర అవగాహన కలిగిన వాడిని ప్రతి ఊర్లో ఒక కుటుంబ సభ్యుడి లాగా తాను కలిసిమెలిసి తిరుగుతున్నానని చెప్పారు. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపిస్తున్నానని తన తుది శ్వాస వరకు నియోజకవర్గ అభివృద్ధి కోసమే పని చేస్తానని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.. నవంబర్ 30 వ తారీఖు నాడు కారు గుర్తు మీద ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.





## కూసుకుంట్లదే గెలుపు... మునుగోడు లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**నారాయణపురం టిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ పల్లె గోవర్ధన్ రెడ్డి**

**బీ ఆర్ ఎస్ నాయకుడు రాసాల వెంకటేష్ సాగర్**

( వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం )

మునుగోడు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని సంస్థాన్ నారాయణపురం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పల్లె గోవర్ధన్ రెడ్డి, ఆ పార్టీ నాయకుడు రాసాల వెంకటేష్ సాగర్ అన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను మరోసారి కోరుకుంటున్నా న్నారు. అభివృద్ధి సంక్షేమానికే పెద్దపీట వేస్తారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో గత ఏడాదికాలంగా ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులే ఆయన్ని మరొక్కసారి గెలిపిస్తాయని పల్లె గోవర్ధన్ రెడ్డి, రాసాల వెంకటేష్ సాగర్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మంచి మెజారిటీని అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నారాయణపురానికి సిసి రోడ్లు, ఇతర మౌలిక వసతులను కల్పించిన ఘనత ప్రభాకర్ రెడ్డి దేనని వారు గుర్తు చేశారు. గ్రామంలోని ప్రతి అంతర్గత రోడ్డు సిసిమయం అయ్యిందని, దీనితో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగాప్రయాణాన్ని సాగిస్తున్నారని... ఎవరిని అడిగినా అదే విషయాన్ని చెబుతూ ఈసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తామని అంటున్నారని పల్లె గోవర్ధన్ రెడ్డి, రాసాల వెంకటేష్ సాగర్ తెలిపారు.



## సరూర్ నగర్ లో కాంగ్రెస్ సునామీ

**ఆకుల అరవింద్ చేరికతో బలపడిన కాంగ్రెస్**

**ప్రభుత్వ వ్యతిరేకతే కాంగ్రెస్ బలమంటున్న యువ నేత**

వార్త మిర్రర్ - సరూర్ నగర్

సరూర్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సునామి సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. అధికార బీఆర్ఎస్, బిజెపిలను ఆ పార్టీ చేసే అవకాశాలున్నాయి. సరూర్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్ చేరికతో, కాంగ్రెస్ పార్టీ బలోపేతమైనట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీ ప్రజలతో సంబంధాలు కలిగిన ఆకుల అరవింద్ కుమార్ చేరిక అనంతరం కాంగ్రెస్ పార్టీ పుంజుకున్నట్లుగా ప్రచార సరళిని గమనిస్తే తేటతెల్లమవుతోంది. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తరఫున అన్ని తానే ఆకుల అరవింద్ సరూర్ నగర్ డివిజన్లో ప్రచార బాధ్యతలను చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీని అందించడమే లక్ష్యంగా ఆయన గడప గడపను తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకతను వెల్లడిస్తున్నారు.



## నిత్యం ప్రజల మధ్య ఉండే సబితమ్మ గెలుపుతోనే మహేశ్వరం అభివృద్ధి సాధ్యం

**టిఆర్ఎస్ జాతీయ అధికార ప్రతినిధి పటోళ్ల కార్తీక్ రెడ్డి ..బిఆర్ఎస్ లోకి చేరికల జోరు...ప్రతిపక్షాల బేజారు.**



( వార్త మిర్రర్ , బాలాపూర్)

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ వార్డు డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, 38 వార్డు కాంటెస్టడ్ కార్పోరేటర్ ప్యాట జ్యోతి నర్సింహ్మా , స్థానిక నాయకులు ప్యాట నరసింహ్మా , తాండ్ర నరసింహ్మా , మహిళా నాయకురాలు లావణ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్పొరేటర్ సిద్దాల లార్డ్స్ బీరప్ప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గసమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.

బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా కార్తీక్ రెడ్డి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ,.మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతకు అండగా కదిలివస్తున్న వారికి స్వాగతం పలికారు.మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,చూసి రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ గెలుపు తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , ఉయ్యాల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.